చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 147 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం - 17 జులై - 2026 | వెల రూ. 5 /-








RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 147 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం - 17 జులై - 2026 | వెల రూ. 5 /-


# సీతమ్మసాగర్ - సీతారామ పనులు వేగవంతం

## ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందిస్తాం: భట్టి, ఉత్తమ్, పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** అశ్వాపురం మండలంలోని సీతమ్మ సాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతి, మిగిలిన పనులు, నిధుల అవసరంపై అధికారులతో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికే భారీగా ప్రజాధనం వ్యయమైనందున సీతమ్మసాగర్, సీతారామ, దేవాదుల ప్రాజెక్టులను సమన్వయం చేసి మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పూర్త యితే సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. ప్రాజెక్టులోని న్యాయపర మైన, సాంకేతిక సమస్యలను పరిష్కరించి బ్యారేజ్, పంప్‌హౌస్‌లు, కాలువలు, డిస్ట్రిబ్యూటరీ పనులను నాణ్యతా ప్రమాణాలతో......

▸▸2



# గోల్కొండలో ఘనంగా ఆషాఢ బోనాలు



- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ
- ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు
- భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన వేలాదిమంది భక్తులు



**నేటి శుభోదయ, డెస్క్ :** తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల జాతర హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లంగర్ హౌస్ చౌరస్తా వద్ద శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకతో రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు జరిగే బోనాల పండుగకు అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమం తరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు మధు యాష్కీ గౌడ్, మెట్టు సాయి కుమార్, నూతి శ్రీకాంత్ గౌడ్, కల్వ సుజాతతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ జానపద సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ పండుగలో భాగంగా, భక్తులు అమ్మవారికి భక్తిశ్ర ద్ధలతో 'బోనం' సమర్పించారు. అన్నం, బెల్లం, పెరుగుతో నింపిన కుండలను నైవేద్యంగా నివేదించి, అంటువ్యాధుల నుంచి రక్షించి, పాడిపంటలతో రాష్ట్రాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, భక్తిగీతాల ఆలాపనలతో గోల్కొండ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటలో మొదలైన ఈ ఉత్సవాల కోసం హైదరాబాద్ పోలీసులు పటిష్ఠమైన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గోల్కొండ బోనాలతో అట్టహాసంగా ప్రారంభమైన ఈ జాతర, రాబోయే వారాల్లో సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి ఆలయం సహా నగరంలోని ఇతర ప్రధాన ప్రాంతాల్లోనూ వైభవంగా కొనసాగనుంది.

# పూరీ జగన్నాథుడి రథయాత్రలో అపశ్రుతి

## - ఒకరి మృతి

- పూరీ జగన్నాథ రథయాత్రలో బారికేడ్ కూలిపోయి ఒకరిపై ఒకరు పడిపోయిన భక్తులు
- ఊపిరాడక ఒక భక్తుడు మరణించినట్లు సమాచారం
- భారీ రద్దీ, వర్షం కారణంగా పలువురికి గాయాలు
- మరణాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించని అధికారులు



**నేటి శుభోదయ, ఒడిశా (పూరీ) :** ఒడిశాలోని పూరీలో గురువారం జరిగిన జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. భారీగా తరలివచ్చిన భక్తుల రద్దీ కారణంగా ఏర్పడిన తొక్కిసలాట లాంటి పరిస్థితుల్లో ఊపిరాడక ఒకరు మరణించినట్లు తెలుస్తోంది....

▸▸2



# డ్రగ్స్ కేసులో తెలంగాణ ఎమ్మెల్సీ కుమారుడు..?

- మంగళ్‌హాట్‌లో డ్రగ్స్ ముఠాపై పోలీసుల దాడి
- ఎమ్మెల్సీ కుమారుడితో సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఐఏఎన్ఎస్ కథనం
- వారి నుంచి హ్యాష్ ఆయిల్, గంజాయి స్వాధీనం
- తన కుమారుడు డ్రగ్స్ తీసుకోలేదని ఖండించిన ఎమ్మెల్సీ

2

# నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామ్ ఫలితాలు విడుదల

## - 11.21 లక్షల మంది అర్హత

- పేపర్ లీక్ కారణంగా నీట్ యూజీ రీ ఎగ్జామ్ నిర్వహణ
- ఫలితాలు విడుదల
- పంజాబ్, హర్యానాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు 720కి 715 మార్కులు
- ఫలితాలకు ముందు తుది ఆన్సర్ కీని కూడా రిలీజ్ చేసిన ఎన్టీఏ
- అక్రమాల ఆరోపణలతో మే 3న జరిగిన పరీక్ష రద్దు




**నేటి శుభోదయ, డెస్క్ :** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎదురు చూస్తున్న నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గురువారం ప్రకటించింది. ఈ పరీక్షలో మొత్తం 11.21 లక్షల మంది విద్యార్థులు మెడికల్ అడ్మిషన్లకు అర్హత సాధించారు. మే 3న జరిగిన అసలు పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో, జూన్ 21న తిరిగి పరీక్ష నిర్వహించిన సంగతి...

▸▸2

# 'ఇస్లామిక్ పాఠాలు తప్పనిసరి'

## కాలేజీ వ్యవహారంపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్




- హైదరాబాద్‌లోని ఓ కాలేజీలో ఇస్లామిక్ పాఠాల వివాదం
- వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్
- తెలంగాణ విద్యాశాఖ అధికారులకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ
- రెండు వారాల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇస్లామిక్ మతప రమైన పాఠాలు, ప్రార్థనలను తప్పనిసరి చేశారన్న ఆరోపణలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపి, రెండు వారాల్లోగా 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' (ఏటీఆర్)....

▸▸2

# హిందువులపై దాడులు జరిగితే సహించం

## - ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి హెచ్చరిక



- హిందువులపై దాడులు జరిగితే ఐక్యంగా పోరాడాలని పిలుపు
- గత ఘటనలను ప్రస్తావిస్తూ హిందూ సమాజం సంఘటితం కావాలని సూచన
- ఆర్మూర్‌లో ఇస్కాన్ ఆలయ నిర్మాణానికి 5 ఎకరాల భూమి కేటాయిస్తామని హామీ
- జగన్నాథ రథయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే
- భవిష్యత్తులో దాడులు సహించబోమని హెచ్చరిక

**నేటి శుభోదయ, ఆర్మూర్ :** హిందువు లందరూ ఐక్యంగా ఉంటూ, సమాజం పై దాడులు జరిగినప్పుడు సమష్టిగా స్పందించి భవిష్యత్తును కాపాడుకో వాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన జగన్నాథ రథయాత్రను ఆయ న ప్రారంభించి మాట్లాడారు. హిందూ సమాజంపై ఎక్కడ దాడి జరిగినా, అం దరూ ఏకమై నిరసనలు, ఉద్యమాల ద్వారా సమర్థంగా ప్రతిఘటించాలని ఆయన సూచించారు. గతంలో చోటు చేసుకున్న కొన్ని ఘటనలను ప్రస్తావి స్తూ, పిప్రిలో ఒక హిందువు ఇంటిని తగులబెట్టినప్పుడు సమాజం నుంచి ఆశించి న స్థాయిలో స్పందన రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర వర్గాలకు..

▸▸2

## పూరీ జగన్నాథుడి రథయాత్రలో అపశ్రుతి
### - ఒకరి మృతి

**మొదటిపేజీ తరువాయి..** విశ్వసనీయ సమాచారం ప్రకారం, పూరీలోని మారిచికుండ్ కూడలి వద్ద ఈ దుర్ఘటన జరిగింది. భక్తులను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన తాళ్ల బారికేడ్ కూలిపోవడం లేదా కొందరు భక్తులు పట్టుతప్పి కింద పడిపోవడంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. సుమారు 40 నుంచి 50 మంది ఒకేచోట పడిపోవడంతో పలువురు గాయపడ్డారు. వారిలో నలుగురైదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వెంటనే స్పందించి సుమారు 20 మందిని రక్షించి అంబులెన్స్‌లలో ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ ఒక వృద్ధుడు మరణించినట్లు తెలిసిందని వారు పేర్కొన్నారు. భారీ జనసందోహం, కుండపోత వర్షం కారణంగా ఊపిరాడక, ఇతర గాయాలతో సుమారు 200 మంది భక్తులు పూరీలోని ఆసుపత్రులలో, తాత్కాలిక వైద్య శిబిరాల్లో చేరినట్లు సమాచారం. లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అంతకుముందు, గురువారం ఉదయం షెడ్యూల్ కంటే ముందుగానే పహండీ బిజే క్రతువుతో రథయాత్ర ప్రారంభమైంది. అయితే, ఊరేగింపు పూర్తికావడానికి మాత్రం రెండు గంటలకు పైగా ఆలస్యమైంది.

## డ్రగ్స్ కేసులో
## తెలంగాణ ఎమ్మెల్సీ కుమారుడు..?

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లో డ్రగ్స్ వ్యవహారం మరోసారి కలకలం రేపింది. నగరంలోని మంగళ్‌హాట్ ప్రాంతంలో పోలీసులు జరిపిన దాడిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పి. వెంకట్రామ్ రెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డితో పాటు మరో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే, తన కుమారుడు డ్రగ్స్ వినియోగించలేదని, అతడిని అరెస్ట్ చేయలేదని ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. ఐఏఎన్ఎస్ కథనం మేరకు.. బుధవారం రాత్రి మంగళ్‌హాట్‌లో ఓ ముఠా గంజాయి, హ్యాష్ ఆయిల్ కొనుగోలు చేసి సేవిస్తోందని తెలియడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో భరత్ రాజ్ రెడ్డి, అభిషేక్, యునిత్‌లను పట్టుకోగా, మరో నలుగురు పరారయ్యారు. వారి వద్ద నుంచి 24 గ్రాముల హ్యాష్ ఆయిల్, 22 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురిని మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, రక్త నమూనాలను సేకరించారు. అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న సోని, వంశీ, మనోజ్, తులిజాల కోసం గాలిస్తున్నారు. కాగా, ఈ ఆరోపణలను ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తన కుమారుడు భరత్ రెడ్డి డ్రగ్స్ తీసుకున్నాడని, అతడిని అరెస్ట్ చేశారని వస్తున్న వార్తల్లో నిజం లేదని ఓ ప్రకటనలో తెలిపారు. "ఒక కామన్ ఫ్రెండ్ ఫోన్ కాంటాక్ట్ లిస్ట్‌లో నంబర్ ఉండటంతో, డ్రగ్స్ కేసుకు సంబంధించి విచారణకు సహకరించాలని పోలీసులు మా ఇంటికి వచ్చారు. విచారణలో నా కుమారుడు డ్రగ్స్ తీసుకోలేదని తేలింది. అతడిని అరెస్ట్ చేయలేదు" అని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో తరచూ డ్రగ్స్ కేసులు నమోదవుతుండటంతో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు.

### నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామ్
## ఫలితాలు విడుదల
### - 11.21 లక్షల మంది అర్హత

**మొదటిపేజీ తరువాయి..** తెలిసిందే. ఈ ఫలితాల్లో పంజాబ్‌కు చెందిన ఆర్యన్ గుప్తా, హర్యానాకు చెందిన పాన్షుల్ బన్సల్ ఇద్దరూ 720కి 715 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టినతేదీ లేదా పాస్‌వర్డ్‌తో అధికారిక వెబ్‌సైట్ neet.nta.nic.inలో లాగిన్ అయి స్కోర్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఫలితాల విడుదలకు కొన్ని గంటల ముందు రీ-ఎగ్జామ్‌కు సంబంధించిన తుది ఆన్సర్ కీని కూడా ఎన్టీఏ విడుదల చేసింది. అర్హత సాధించిన వారిలో 58 శాతానికి పైగా మహిళా అభ్యర్థులే ఉన్నారని ఎన్టీఏ తెలిపింది. టాపర్లలో అత్యధికులు 17 నుంచి 19 ఏళ్ల వయసు వారే ఉన్నారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, తమిళనాడుతో పాటు తెలంగాణ నుంచి కూడా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఫలితాలను సకాలంలో ప్రకటించడం వల్ల మెడికల్ అడ్మిషన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సజావుగా కొనసాగించడానికి వీలవుతుందని ఎన్టీఏ ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యార్థుల సౌలభ్యం కోసం స్కాన్ చేసిన ఓఎంఆర్ షీట్లు, స్కోర్‌కార్డులను డిజిలాకర్‌లో కూడా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది.

## 'ఇస్లామిక్ పాఠాలు తప్పనిసరి'
### కాలేజీ వ్యవహారంపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్

**మొదటిపేజీ తరువాయి..** సమర్పించాలని తెలంగాణ విద్యాశాఖ అధికారులకు, హైదరాబాద్ జిల్లా యంత్రాంగానికి నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్‌లోని సైదాబాద్ ప్రాంతంలో ఉన్న 'సక్సెస్ ది జూనియర్ కళాశాల' యాజమాన్యం విద్యార్థుల అధికారిక డైరీలలో ఇస్లామిక్ పాఠాలు, ప్రార్థనలను హోంవర్క్‌గా ఇస్తోందని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు అందింది. తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, యాజమాన్యం పదేపదే ఇందుకు పాల్పడుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై నిలదీయగా "పొరపాటున జరిగింది" అని యాజమాన్యం బదులిచ్చినప్పటికీ, వారు ఎటువంటి సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేదని ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యుడు ప్రియాంక్ కనూంగో నేతృత్వంలోని ధర్మాసనం, ఈ ఆరోపణలు నిజమైతే ఇది విద్యార్థుల హక్కులను స్పష్టంగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడింది. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన విద్యావ్యవస్థలోని లౌకిక స్ఫూర్తికి విఘాతమని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్‌లకు నోటీసులు జారీ చేస్తూ, సమగ్ర నివేదిక కోరింది. ఇదే పేరుతో ఉన్న 'సక్సెస్ స్కూల్' ప్రాథమిక పాఠశాలలో కూడా ఇటీవల ఇటువంటి వివాదమే చెలరేగింది. ఒక హిందూ విద్యార్థికి 'కల్మా'ను కంఠస్థం చేయాలని హోంవర్క్ ఇచ్చిన రెండో తరగతి ఉపాధ్యాయురాలిని అప్పట్లో యాజమాన్యం తొలగించింది. తాజా ఘటనతో విద్యాసంస్థల్లో మతపరమైన సున్నితత్వ అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

# సీతమ్మసాగర్ - సీతారామ పనులు వేగవంతం
### ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందిస్తాం: భట్టి, ఉత్తమ్, పొంగులేటి

**మొదటిపేజీ తరువాయి..** త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే ప్రాజెక్టు ఎలక్ట్రికల్, మెకానికల్ పనుల కోసం రూ.1,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేసిందని తెలిపారు. గోదావరి జలాలు వృథా కాకుండా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేలా ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు.జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రాజెక్టు పురోగతి, భూసేకరణ, పునరావాసం, విద్యుత్ అనుసంధానం తదితర అంశాలను మంత్రులకు వివరించారు. అనంతరం మంత్రులు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను కూడా పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, నీటిపారుదల శాఖ అధికారులు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 9 నెలల్లో కొత్త లుక్.. నాచారం చెరువు సుందరీకరణ షురూ

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఉప్పల్ పరిధిలో గల నాచారం పెద్ద చెరువు పునరుజ్జీవం పనులకు శ్రీకారం చుట్టారు. దాదాపు రూ. 28 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను తొమ్మిది నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించారు. సుమారు 108.30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును కేవలం నీటి వనరుగానే కాకుండా, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నారు. ఇందులో భాగంగా చెరువులో 10 అడుగుల లోతు వరకు పూడిక తీయడం, పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, కట్టను పటిష్ఠం చేయడం వంటి పనులు చేపట్టనున్నారు. కట్టపై పాదచారుల మార్గాలు, ల్యాండ్‌స్కేప్ పార్కులు, చిన్నారుల కోసం ఆట స్థలాలు, ఓపెన్ జిమ్‌లు, యోగా వేదికలను ఏర్పాటు చేయనున్నారు. స్థానికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలకు ఈ ప్రాజెక్టు ద్వారా పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు. చెరువులోకి మురుగునీరు చేరడం, దుర్వాసన, దోమల బెడదతో పాటు సమీప కాలనీల్లో వరద ముంపు సమస్యలు తొలగిపోతాయని



పేర్కొన్నారు. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడం వల్ల భూగర్భ జలమట్టం కూడా మెరుగుపడుతుందని వివరించారు. అనంతరం, కమిషనర్ రంగనాథ్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యాప్రాల్‌లోని నాగిరెడ్డి కుంటను సందర్శించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో, ప్రభుత్వ భూముల్లో కబ్జాలు జరుగుతున్నాయని, వరద కాలువలను పూడ్చివేయడం వల్ల తమ కాలనీలు ముంపునకు గురవుతున్నాయని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన కమిషనర్, ఆక్రమణలను తొలగించి, నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## తాత్కాలికంగా మూతపడ్డ ఢిల్లీలోని ఎర్రకోట

- నెల రోజుల పాటు సందర్శకులకు నో ఎంట్రీ
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో కీలక నిర్ణయం
- అధికారిక పాసులు ఉన్న వారికి మాత్రమే అనుమతి



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటను నిన్నటి నుండి ఆగస్టు 15 వరకు (నెల రోజుల పాటు) సాధారణ సందర్శకులు, ప్రజల కోసం పూర్తిగా మూసివేశారు. ఈ మేరకు భారత పురావస్తు శాఖ అధికారికంగా కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో ముందస్తు భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎర్రకోట ప్రధాన వేదిక కావడంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి అధికారులు చాలా వారాల ముందు నుంచే ఇక్కడ విస్తృత ఏర్పాట్లు ప్రారంభించారు. కోట పరిసర ప్రాంతాల్లో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం కేవలం అధికారిక పాసులు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు. ఆగస్టు 15న జరిగే ఈ జాతీయ వేడుకల్లో దేశ ప్రధాన మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఎర్రకోట బురుజుల నుంచే దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశీ అతిథులు, ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. అందువల్ల జాతీయ వేడుకలు ముగిసే వరకు పర్యాటకులు, స్థానిక ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఆగస్టు 15 వేడుకలు ముగిసిన అనంతరం యథావిధిగా ఎర్రకోటను పర్యాటకుల సందర్శనార్థం తిరిగి తెరుస్తారు.

## హిందువులపై దాడులు జరిగితే సహించం
### - ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి..** చెందిన వ్యక్తులపై చిన్న దాడి జరిగినా వేలాదిగా తరలివచ్చే పరిస్థితి ఉందని, హిందువుల్లోనూ అదే తరహా ఐక్యత రావాలని ఆకాంక్షించారు. హిందువులు సంఘటితంగా లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇకపై హిందువులపై జరిగే దాడులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్‌లో ఇస్కాన్ ఆలయ నిర్మాణానికి మున్సిపాలిటీ తరఫున ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తామని రాకేశ్ రెడ్డి ప్రకటించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఫైలుపై సంతకం చేసిన వెంటనే, మందిరం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.

## సక్సెస్ స్కూల్‌లో 'కల్మా' కలకలం..
### కాంగ్రెస్ పై రాంచందర్ రావు ఫైర్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** పాతబస్తీ పరిధిలోని సైదాబాద్‌లో ఉన్న ఒక ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకున్న సంఘటన ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది. అక్కడి 'సక్సెస్ స్కూల్'లో రెండో తరగతి చదువుతున్న ఒక హిందూ విద్యార్థికి... ఇస్లామిక్ పవిత్ర సూక్తులైన 'కల్మా', 'సూరహ్ అల్-ఫాతిహా' చదివి, నేర్చుకు రావాలంటూ ఉపాధ్యాయురాలు హోంవర్క్ ఇవ్వడం, స్కూల్ డైరీలో లిఖితపూర్వకంగా రాయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాలుడు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత డైరీని గమనించిన తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్న వయసులోనే విద్యార్థులపై ఇలాంటి మతపరమైన అంశాలను రుద్దడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంధువులు, స్థానికులతో కలిసి నేరుగా స్కూల్‌కు వెళ్లి యాజమాన్యాన్ని సూటిగా నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. బాధితులు వెంటనే సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం వెలుగులోకి రాగానే అలర్ట్ అయిన సక్సెస్ స్కూల్ యాజమాన్యం.. ఇది సదరు టీచర్ వ్యక్తిగతంగా చేసిన పొరపాటుగా



భావిస్తున్నామని పేర్కొంది. ఈ వివాదానికి కారణమైన ఉపాధ్యాయురాలు షేక్ ఆయిషా పర్వీన్‌ను తక్షణమే విధుల్లో నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో తమ విద్యా సంస్థల్లో ఆమెకు ఎలాంటి అవకాశం ఇవ్వబోమని, పాఠశాలలో ఇలాంటి మతపరమైన బోధనలకు తావు లేదని స్పష్టం చేసింది. ఈ ఉదంతంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అత్యంత తీవ్రంగా స్పందించారు. 'కాంగ్రెస్ అంటే ముస్లింలు' అనే ప్రకటనల వల్లే ఇలాంటి శక్తులకు ప్రోత్సాహం లభిస్తోందని మండిపడ్డారు. స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కూకట్పల్లి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన

**కూకట్పల్లి, నేటి శుభోదయ :** కూకట్పల్లి నియోజకవర్గంలోని కూకట్పల్లి బూత్ పరిధిలోని రామాలయం వద్ద ఈరోజు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ )కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీ య జనతా పార్టీ సీనియర్ నాయకులు అర్చనపల్లి సూర్యారావు గారు పాల్గొని ఓటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తూ, ఓటరు జాబితాలో వివరాల సవరణ, కొత్త ఓటరు నమోదు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ హెల్ప్‌డెస్క్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేయడంతో పాటు, ఓటరు నమోదు ప్రక్రియపై పూర్తి సమాచారం పొందారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా నమోదు చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ద్వారా ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో మరింత చైతన్యం, అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగరాజు అనంత దుర్గారావు, కట్ట శంకర్ రెడ్డి, గడ్డం వెంకటరమణారెడ్డి, కృష్ణప్రియ చక్రవర్తి, మందుమూల సంతోష్, జక్కల వినయ్ కుమార్, కొమ్ము ప్రభాకర్, శ్రీనాథ్ సాయి, కొడిచెర్ల రాఘవేంద్ర, గౌని మంజునాథ్, రామకృష్ణ చారి, మన్నే భాస్కర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## షీర్ వాల్ టెక్నాలజీతో మోపాల్ పోలీస్ స్టేషన్ పనులు

### - ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని మోపాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి పరిశీలించారు. ఆధునిక "షీర్ వాల్" సాంకేతికత తో సాగుతున్న ఈ నిర్మాణ పనులను ఆయన అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించి, పనుల పురోగతిపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ...షీర్ వాల్ సాంకేతికతతో నిర్మించే భవనాలు అత్యంత బలంగా, మన్నికగా ఉంటాయని తెలిపారు. ఈ సరికొత్త టెక్నాలజీతో కట్టే నిర్మాణాలు భూకంపాలను సైతం సమర్థంగా తట్టుకుంటాయని ఆయన పేర్కొన్నారు. సాధారణ పద్ధతులతో పోలిస్తే ఈ సాంకేతికత ద్వారా నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తవుతాయని వెల్లడించారు.పేద ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన గృహాలను అందించాలనే లక్ష్యంతో... రాబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కూడా ఈ "షీర్ వాల్" టెక్నాలజీని ఉపయోగించే అంశాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు మరియు నిర్మాణ విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



**SIR ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి:** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మోపాల్, ముదక్‌పల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. డబుల్, షిఫ్టింగ్, మరణించిన వారి ఓట్ల తొలగింపు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతో 85 శాతం ప్రక్రియ పూర్తికావడాన్ని అభినందించారు. ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని హితవు పలికారు.

## వార్షిక తనిఖీలలో భాగంగా జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి, నేటి శుభోదయ :** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు (16.07.2026) జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్భంగా జిన్నారం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పటాన్‌చెరువు డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సిబ్బందికి అందజేసిన కిట్ ఆర్టికల్స్‌ను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనపరచుకున్న, కేసులకు సంబంధించిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకొని, క్రైమ్ సంబంధించిన వాహనాలను సకాలంలో కోర్టులో డిపాజిట్ చేయాలని, అన్‌క్లెయిమ్డ్ వాహనాలను బహిరంగ వేలం ద్వారా డిస్పోజ్ చేయాలని ఆదేశించారు.అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రతి రికార్డును అప్డేట్ గా ఉంచాలన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సమన్వయం కలిగి శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను పరిశీలిస్తూ, వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, పగలు, రాత్రి బీట్‌లలో వారిని తరచూ తనిఖీ చేసి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉండటంతో వలస కార్మికులు (మైగ్రెంట్ లేబర్) ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశాలు కూడా అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను క్రైమ్ ప్రోన్ ఏరియాలుగా గుర్తించి, బ్లాక్ స్పాట్లుగా అభివృద్ధి చేసి, పగలు–రాత్రి బీట్ విధుల్లో నిఘా మరింత పెంచాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. నేరాల నియంత్రణ, నేరాల ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తూ, గ్రేవ్ కేసులలో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, ఎలాంటి రికార్డులు పెండింగ్‌లో లేకుండా చూసి, అవసరమైన సూచనలు ఎస్‌హెచ్‌ఓలకు అందించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, యువ కానిస్టేబుళ్లు అన్ని రకాల విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, భవిష్యత్తులో స్టేషన్ రైటర్లుగా ఎదగాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. సీసీటీఎన్ఎస్–2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్–కాప్, హెచ్‌ఆర్‌ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్–1 నుండి పార్ట్–5 వరకు ఎలాంటి పెండింగ్ లేకుండా సీసీటీఎన్ఎస్–2.0లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి వర్టికల్ వారీగా విధులు కేటాయించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు సూచించారు. జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, విధుల నిర్వహణలో మరింత కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా జిల్లా ఎస్పీ వెంట పటాన్‌చెరువు డీఎస్పీ ప్రభాకర్, జిన్నారం సీఐ పి. రమణారెడ్డి, ఎస్‌హెచ్ఓ హనుమంతు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఇస్కాన్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో సోమవారం జరిగే జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సదాశివపేటలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేది సోమవారం రోజున మధ్యాహ్నం 1:00 గంటలకు నిర్వహించనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పిలుపునిచ్చారు.శ్రీ జగన్నాథ రథయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఇస్కాన్ టెంపుల్ భక్త బృందం సభ్యులు పులిమామిడి రాజుకు అందజేసి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, శ్రీ జగన్నాథ రథయాత్ర భారతీయ సనాతన ధర్మ వైభవాన్ని చాటిచెప్పే మహోత్సవమని అన్నారు. భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర రథయాత్రలో ప్రతిu ఒక్కరూ పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ రథయాత్ర సదాశివపేటలోని దుర్గమ్మ గుడి నుండి ప్రారంభమై శాస్త్రి రోడ్, సుభాష్ రోడ్, గాంధీ చౌక్ మీదుగా ప్రారంభమై సాయంత్రం 6:00 గంటలవరకు శ్రీ స్థానిక బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్ వరకు వైభవంగా కొనసాగనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హెచ్. హెచ్. భక్తి వైభవ స్వామి ప్రభుపాద ప్రచారక్ ప్రభువానంద దాస్ ప్రభుజీ విచ్చేసి భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించనున్నారని పేర్కొన్నారు.సదాశివపేట పట్టణంతో పాటు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై ఈ దివ్య రథయాత్రను విజయవంతం చేయడంతో పాటు భగవంతుని కృపకు పాత్రులు కావాలని పులిమామిడి రాజు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రామ్ ప్రభు, మాశెట్టి ప్రవీణ్ కుమార్, వేణు గోపాల్, రామ క్రిష్ణ, అభి రామ్ మరియు పి. ఎం. ఆర్ యవసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, సోమ శంకర్, అఖిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సదాశివపేటలో ప్రకృతి, ఆరోగ్యం, విద్యపై అవగాహన కార్యక్రమం

### – 5 కంప్యూటర్ల బహుకరణ, హరిత హారం కార్యక్రమం





**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రకృతి, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శంకర్ సార్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకృతివనం ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి అద్భుతమైన ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రకృతి ఆహారం, ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం గురించి వివరించారు. విద్యార్థులు ప్రకృతికి దగ్గరగా ఉంటే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.అనంతరం బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు 5 కంప్యూటర్లను, హరితహారం డ్రైవ్ ను నిర్వహించారు. ఈ కంప్యూటర్లు విద్యార్థుల డిజిటల్ విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఉదయం పూట సంగారెడ్డి లో గల సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం కూడా సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి లింబాజీ, మండల విద్యాధికారి (యం ఇ ఓ) శంకర్, జిల్లా సైన్స్ అధికారి (డి ఎస్ ఓ) పి .సిద్ధారెడ్డి, యన్ జి సి జిల్లా సమన్వయకర్త మాధవ రెడ్డి, ప్రకృతివనం డైరెక్టర్ లవకుశ, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, ప్రకృతి ప్రేమికుడు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని అతిథులు అభినందించారు.

## గాయపడిన మాజీ సర్పంచ్ అరిపొద్దీన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

### - మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ అరిపొద్దీన్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం మిలిగిరిపేట గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గారి తండ్రి అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మిలిగిరిపేట గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, కౌన్సిలర్ కొత్తగొల్ల సోమశేఖర్, సర్పంచులు సంతోష్ గౌడ్, మునిగే నవీన్, మాజీ ఎంపీటీసీలు శివకుమార్, హనుమంతు, అహ్మద్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, హనుమంత్ రెడ్డి, బాలరాజ్, శేఖర్, మాజీ ఉపసర్పంచ్ పద్మశాలి రమేష్, సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జ్ పెద్దగొల్ల శ్రీహరి, నాయకులు పాండు నాయక్, నిజాముద్దీన్, బసవరాజ్, సద్దాం, శేఖర్, శ్రీకాంత్, సర్వేశ్వర్ యాదవ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంటపల్లి గ్రామాన్ని సందర్శించిన స్వర్ణభారతి ఆర్- ఎస్ఇటీఐ యూనియన్ బ్యాంక్ బృందం



**కేశంపేట, నేటి శుభోదయ** కేశంపేట మండలం చింత కుంట ప ల్లి గ్రామంలో గురువారం మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా స్వర్ణభారతి ఆర్ – ఎస్ఇటీఐ (యూనియన్ బ్యాంక్) బృందం గ్రామాన్ని సందర్శించింది. గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ ఆహ్వానం మేరకు ఆర్ – ఎస్ఇటీఐ డైరెక్టర్ సురేందర్ ఆధ్వర్యంలోని బృందం గ్రామానికి చేరుకుని మహిళలతో సమావేశమైంది. గ్రామ మహిళలు ఉపాధి కల్పించే నైపుణ్య శిక్షణపై ఆసక్తి వ్యక్తం చేయడంతో, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గ్రామంలోనే 15 రోజులపాటు జ్యూట్ బ్యాగ్ తయారీపై ఉచిత శిక్షణ నిర్వహించేందుకు అంగీకరించారు.ఈ శిక్షణలో పాల్గొనే మహిళలకు అవసరమైన శిక్షణా మెటీరియల్, భోజన వసతి, కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్‌ను ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి ప్రారంభించి కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ పేర్కొన్నారు. గ్రామీణ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ –ఎస్ఇటిఐ యూనియన్ బ్యాంక్ డైరెక్టర్ సురేందర్, కేశంపేట తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ డ్యాగ శంకర్ యాదవ్, సెక్రటరీ మురళి, వార్డు సభ్యురాలు మనీష, వీఓఏ పద్మతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీధి శునకాల సామూహిక హత్యలపై విచారణకు ఆదేశం

**ఖమ్మం, నేటి శుభోదయ :** గడిచిన రెండు రోజుల క్రితం ఖమ్మం నగరంలోని విడిఓస్ కాలనీలో పదుల సంఖ్యలో వీధి శునకాలను విషహారంతో హతమార్చిన ఘటనపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర విచారణకు ఆదేశించారు. నగరంలోని జంతు ప్రేమికులు విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక జవాను, కార్పొరేషన్ ఏ.ఎం.సి కనుసనల్లోనే ఇది జరిగినట్లు వారు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించిన కొన్ని ఆధారాలను వారు కలెక్టర్ కు నివేదించారు. గత కొంతకాలంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏఎంసీ వీధి శునకాలకు సంబంధించిన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ఏబీసీ సెంటర్ నిర్వహణ తనకి సంబంధించిన కాంట్రాక్టర్ కు అప్పజెప్పి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నాడని ఫిర్యాదు చేశారు. సర్జరీ చేసిన శునకాలను మళ్లీ ఏబీసీ సెంటర్ కు తరలించడం చేసిన వాటికి మరలా లెక్కలు చూపించడం ఎక్కడ నుంచి శునకాలను తీసుకొచ్చారో సర్జరీ అనంతరం వాటిని అక్కడ కాకుండా మరో ప్రాంతానికి తరలించడం తదితర అంశాలపై కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఏబీసీ సెంటర్లో డాక్టర్ పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం సర్జరీ అయిన శునకాలకు వ్యాక్సినేషన్లు ఇవ్వకపోవడం తో పాటు పలు అంశాలను ఆధారాలతో కలెక్టర్ కి అందించారు. జంతు ప్రేమికుల విజ్ఞప్తి మీద స్పందించిన కలెక్టర్ వీధి శునకాల సామూహిక హత్యలపై సమగ్ర నివేదిక అందించాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

**– విషయం నాకు తెలియదు : మున్సిపల్ కమిషనర్**

వీధి సునకాల సామూహిక హత్యలపై మున్సిపల్ కమిషనర్ స్పందించారు. తనను కలిసిన జంతు ప్రేమికులతో విషయం తనకు తెలియదని జరిగిన సంఘటనపై విచారణ జరుపుతామని తెలిపారు. ఇటువంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జంతు ప్రేమికులకు హామీ ఇచ్చారు. ఏబీసీ సెంటర్ నిర్వహణ లోపాలు కాంట్రాక్టర్ తీరు మున్సిపల్ సిబ్బంది వ్యవహార శైలి తదితర అంశాలను ఈ సందర్భంగా జంతు ప్రేమికులు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

**– ఎఫ్ ఐఆర్ నమోదు చేసాం విచారణ కొనసాగుతుంది : ఖమ్మం టూ టౌన్ ఎస్ఐ**

నగరంలోని వి డి వో ఎస్ కాలనీలో వీధి శునకాల సామూహిక హత్యలపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశామని అందుకు సంబంధించి విచారణ కొనసాగుతుందని పోస్టుమార్టం రిపోర్టు సిసి ఫుటేజ్ పరిశీలించాల్సి ఉందని తెలిపారు. కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ను కలిసిన వారిలో జంతు ప్రేమకులు, తదితరులు ఉన్నారు.

## జీహెచ్ఎంసీ కూల్చివేత తర్వాత అదే స్థలంలో మళ్లీ నిర్మాణం..?

### - కూకట్‌పల్లిలో షెడ్డు నిర్మాణంపై సందేహాలు.. అధికారుల వివరణ కోరుతున్న స్థానికులు

**కూకట్పల్లి, నేటి శుభోదయ :** కూకట్‌పల్లి: ఇటీవల జీహెచ్ఎంసీ చేపట్టిన కూల్చివేత చర్యల అనంతరం అదే ప్రాంగణంలో మళ్లీ షెడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికు ల్లో చర్చకు దారితీశాయి. భారీ ఇనుప నిర్మాణంతో షెడ్డు పనులు వేగంగా సాగుతున్నాయని వారు చెబుతున్నారు.స్థానికుల వాదన ప్రకారం, నిర్మాణ పనులు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా? సంబంధిత అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై జీహెచ్ఎంసీ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.డెమోలిషన్ జరిగిన తర్వాత కూడా నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, అధికారులు మరోసా రి తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ నిర్మాణం అనుమతుల మేరకే జరుగుతున్నట్లయితే ఆ విషయాన్ని కూడా అధికారికంగా ప్రకటించాలని అభిప్రాయపడుతున్నారు.



**ప్రజల ప్రశ్నలు :** డెమోలిషన్ తర్వాత ఈ నిర్మాణానికి కొత్త అనుమతులు మంజూరయ్యాయా? ప్రస్తుతం జరుగుతున్న షెడ్డు నిర్మాణం ఆమోదిత ప్లాన్‌కు అనుగుణంగానే ఉందా? జీహెచ్ఎంసీ అధికారులు మరో సారి తనిఖీ లు నిర్వహిస్తారా? ఈ అంశంపై సంబంధిత అధికారుల వివర ణ కోసం స్థానికులు ఎదురు చూస్తున్నారు.

## గడువులోగా "సర్"ప్రక్రియను పూర్తి చేయాలి

### - డివిజన్ అధ్యక్షుడు చిలువేరు పవన్

**వరంగల్, నేటి శుభోదయ :**

వరంగల్ నగరంలోని 19వ డివిజన్ లో కొనసాగుతున్న"సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చిలువేరు పవన్ పరిశీలించారు.గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు ఈ సందర్భంగా పవన్ సంబంధిత(బిఎల్ఓ)బూత్ లెవల్ అధికారులను కలిసి ప్రక్రియ నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను నింపడం,దరఖాస్తుల స్వీకరణ,పరిశీలన విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై (బిఎల్ఓ) బూత్ లెవల్ అధికారులతో చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా "సర్" ప్రక్రియను పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేయాలని బిఎల్ఓలకు దిశ నిర్దేశం చేశారు. అలాగే "సర్"ప్రక్రియలో పేరు నమోదు, మార్పులు, చేర్పులు అవసరమైన అర్హులందరూ ఆగస్టు 3 వరకు ఇంటింటి సర్వే కొనసాగాలని సవరించిన షెడ్యూల్ ప్రకారం, ఇంటింటి సర్వే మరియు ఎన్యూమరేషన్ ప్రక్రియను ఆగస్టు 3న చివరి



తేదీలోపు తమ దరఖాస్తులను సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని బిఎల్ఓలను పవన్ సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు బానోత్ కిరణ్ నాయక్, మార్త భాస్కర్,(బిఎల్ఓ)బూత్ లెవల్ అధికారులు, రాధిక,సఫియా కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పునరుద్ధరణకు నోచుకోని చెక్‌డ్యామ్‌లు

### - అడుగంటుతున్నాయన్న భూగర్భ జలాలు  రైతుల ఆవేదన







**నిజామాబాద్, నేటి శుభోదయ :** ఖరీఫ్ సీజన్‌లో పంటలను కాపాడుకునేందుకు రైతులు శ్రమిస్తున్న వేళ, సాగునీటి కొరతతో పాటు దెబ్బతిన్న చెక్‌డ్యామ్‌లు, ప్యాకేజీ–21 పనుల జాప్యం, రైతు భరోసా ఆలస్యం, యూరియా పంపిణీ అవ్యవస్థ, సన్న వడ్ల బోనస్‌పై అనిశ్చితి, విద్యుత్ సమస్యలు సిరికొండ మండల రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని బీఆర్ఎస్ నాయకుడు భూషణ్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో సాగునీటి విప్లవం లక్ష్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సిరికొండ మండలానికి మంచిప్ప జలాలు అందించేందుకు ప్యాకేజీ–21 ప్రణాళిక రూపొందించినప్పటికీ, ప్రభుత్వం మారిన తర్వాత ఆ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని ఆయన విమర్శించారు. తుంపల్లి–గడ్కోల్ కప్పల వాగు ద్వారా సాగునీరు అందితే మండలంలోని అనేక గ్రామాలకు శాశ్వత సాగునీటి భరోసా కలిగేదని అన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు గడ్కోల్, చిన్న వాల్గొట్ ప్రాంతాల్లోని చెక్‌డ్యామ్‌లు, ముత్యాల చెరువు దెబ్బతిన్నప్పటికీ ఇప్పటికీ పునరుద్ధరణ పనులు చేపట్టలేదని భూషణ్ రెడ్డి ఆరోపించారు. ఫలితంగా వర్షపు నీరు వృథాగా పోతుండటంతో భూగర్భ జలాలు పడిపోయి రైతులు బోర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం, సన్న వడ్ల బోనస్‌పై స్పష్టత లేకపోవడం, యూరియా పంపిణీలో సాంకేతిక సమస్యలు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే విత్తనాలు వేసి నాట్లు పూర్తి చేసిన రైతులను ఇప్పుడు ఆన్‌లైన్ నమోదు పేరుతో కార్యాలయాల చుట్టూ తిప్పడం సరైన విధానం కాదని విమర్శించారు.యూరియా కోసం యాప్‌లో బుకింగ్ చేసిన రైతులు కూడా సర్వర్ సమస్యల కారణంగా ఎరువులు పొందలేక ఖాళీ చేతులతో వెనుదిరుగుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి కీలకమైన విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో రైతులు మోటార్ల వద్దే వేచి ఉండాల్సి వస్తోందన్నారు.డిమాండ్లు:ప్యాకేజీ–21 పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి మంచిప్ప జలాలను కప్పల వాగులోకి విడుదల చేయాలని, గడ్కోల్ చెక్‌డ్యామ్‌తో పాటు దెబ్బతిన్న నీటి వనరులను వెంటనే పునరుద్ధరించాలని భూషణ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతు భరోసా నిధులను సకాలంలో విడుదల చేయడంతో పాటు యూరియా కొరత నివారించి, సన్న వడ్ల బోనస్‌పై స్పష్టత ఇవ్వాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించాలని డిమాండ్ చేశారు."రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది.. గ్రామం బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. లేకపోతే రైతులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపడతాం" అని భూషణ్ రెడ్డి హెచ్చరించారు.

# సిపి ఎన్ శ్వేత కీలక నిర్ణయం

## - కాన్వాయ్‌లో ఎస్కార్ట్ వాహనం తొలగింపు



**వరంగల్, నేటి శుభోదయ :** వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్ తన భద్రతా ఏర్పాట్లలో కీలక మార్పులు చేశారు.నగరంలో ప్రజలకు ఇబ్బందులు తగ్గించే దిశగా నిర్ణయం తీసుకున్నారు. ఒకప్పుడు మందుపాతరల పేలుళ్లు, ఎన్‌కౌంటర్లు, బంద్‌లు, మావోయిస్టుల దాడులతో వణికిపోయిన తెలంగాణ నేడు ప్రశాంతతకు ప్రతీకగా నిలిచింది. దశాబ్దాల పాటు కొనసాగిన వ్యూహాత్మక పోలీసింగ్, గ్రేహౌండ్స్ సాహసోపేత ఆపరేషన్లు, పటిష్ఠ నిఘా వ్యవస్థ, లొంగుబాటు–పునరావాస విధానాల ఫలితంగా రాష్ట్రం దాదాపు పూర్తిగా మావోయిస్టు రహితంగా మారింది. రక్తచరిత్రకు ముగింపు పలికి భద్రత,ప్రస్తుతం నక్సల్స్ ప్రభావం గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కమిషనర్‌కు కల్పిస్తున్న వ్యక్తిగత భద్రతను పునర్వ్యవస్థీకరించారు.ఇప్పటి వరకు అమల్లో ఉన్న 2+2 భద్రతా విధానం ప్రకారం నలుగురు గన్‌మెన్లు విధులు నిర్వహించగా, ఇకపై 1+1 భద్రతా విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మార్పుతో కమిషనర్‌కు ఇద్దరు గన్‌మెన్లు మాత్రమే భద్రత కల్పించనున్నారు.అదే సమయంలో కమిషనర్ కాన్వాయ్‌లో ముందుగా ఎస్కార్ట్‌గా ప్రయాణించే వాహనాన్ని కూడా తొలగించాలని నిర్ణయించారు. ఆ వాహనంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు స్పెషల్ ప్రొటెక్షన్ సిబ్బందిని ఇతర అవసరమైన పోలీసు విధులకు వినియోగించనున్నట్లు సమాచారం. దీంతో పోలీసు బలగాల వినియోగంలో మరింత సమర్థత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా పోలీసు వ్యవస్థ పనిచేయాలన్నదే తన లక్ష్యమని కమిషనర్ శ్వేత స్పష్టం చేశారు. తాను అధికారికంగా ప్రయాణించే సమయంలో సామాన్య ప్రజల వాహనాలను అనవసరంగా నిలిపివేయవద్దని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా ట్రాఫిక్‌ను నిలిపివేసే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.కమిషనర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బందులు తగ్గించడంతో పాటు పోలీసు సిబ్బందిని అవసరమైన ప్రాంతాల్లో మరింత సమర్థంగా వినియోగించుకునేందుకు దోహదపడుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం వరంగల్ పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది

# ఇందిరమ్మ కాలనీలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు

## - విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్



**వైరా, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంటి పై నుంచి ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ వైర్ల తొలగింపు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ లైన్ల నిర్మాణం, నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. కాలనీలో ఎన్ని కొత్త స్తంభాలు అవసరమవుతాయో, ఏయే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే విషయాలపై అధికారులు అంచనా (ఎస్టిమేట్) సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కాలనీలో ప్రతి గల్లీకి విద్యుత్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ పరిశీలనలో విద్యుత్ శాఖ డీఈ రమేష్, ఏడీఈ కిరణ్, సబ్ ఇంజనీర్ నరేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ జార్జ్, పాషా పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఆచారి

- **తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల బి టి, రోడ్లను పట్టించుకోని ఎమ్మెల్యే!**
- **జూలపల్లి గ్రామ ప్రజలకు ఈనెల రేషన్ బియ్యం రాకపోవడం బాధాకరం**
- **రేషన్ బియ్యం జూలపల్లికి రాకపోతే తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక!**
- **జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి**





**తలకొండపల్లి, నేటి శుభోదయ :** నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని,(సర్) ప్రక్రియలో భాగంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించిన జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి,వెల్జాల్ గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి (సర్) ప్రత్యేక భాగంగా బిఎల్ఓ బిఎల్ఓ2లతో మాట్లాడి మండల కేంద్రంలో త్వర త్వరగా ఓటర్ నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని,నమోదు ప్రక్రియ తెలియని ప్రజలకు స్వయంగా వెళ్లి ఆ వ్యక్తుల ఓటర్లను నమోదు చేయాలని,నాయకులకు బిఎల్ఓ లకు సూచించారు.అనంతరం మాట్లాడుతూ...తలకొండపల్లి మండలంలోని లింకు రోడ్ల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంపై జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మండిపడ్డారు. కల్వకుర్తి ఎమ్మెల్యే ఏకపక్షంగా వ్యవహరిస్తూ, ఇతర పార్టీల సర్పంచులు తమ పార్టీలోకి మారితేనే నిధులు ఇస్తామనడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందని అబద్ధాలు చెప్పడం మానుకోవాలని,ఎమ్మెల్యే తక్షణమే తన పద్ధతి మార్చుకోవాలని ఆచారి హెచ్చరించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే వైఖరిపై ఆచారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తలకొండపల్లి గ్రామాల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతోందని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి స్పష్టం చేశారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ (NREGS) కేంద్ర ప్రభుత్వం పథకం నిధులతోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.కేంద్రం ఇచ్చే నిధులను ఎమ్మెల్యే తన ఇష్టానుసారంగా సొంత వ్యక్తులకు ఇస్తామనడం పద్ధతి కాదు.పక్షపాత రాజకీయం:ఇతర పార్టీల సర్పంచులు కాంగ్రెస్‌లోకి మారితేనే నిధులు ఇస్తామనడం సిగ్గుచేటు. ఎమ్మెల్యే పై ఆరోపణలు వస్తున్నాయని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బీజేపీ మంత్రుల నుంచి నిధులు తెస్తున్నారు.అయినప్పటికీ, పార్టీ మారితేనే నిధులు ఇస్తామని బీజేపీ కేంద్ర మంత్రులు ఎప్పుడూ అనడం లేదు.కల్వకుర్తి ఎమ్మెల్యే తక్షణమే తన ఏకపక్ష ధోరణిని మార్చుకోవాలి.తలకొండపల్లి మండల కేంద్రంలోని గట్టు ఇప్పలపల్లి,మెదక్ పల్లి,రాంపూర్,చంద్రధన,జూలపల్లి గ్రామాల బీటీ రోడ్లు ఏళ్ల తరబడి శిధిలావస్థలో ఉన్న రోడ్డుపై ప్రయాణికులు ప్రమాదాల బారిన పడి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల లోని రోడ్ల అభివృద్ధిపై ఏమాత్రం పట్టించుకోని ఎమ్మెల్యే,అలాగే కడ్తాల్ నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ఫారెస్ట్ లో ఉన్న శిథిలమైన రోడ్డును అభివృద్ధి చేయకపోవడం ఎమ్మెల్యే పనికి నిదర్శనం ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ... జూలపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జూలపల్లి గ్రామం నుండి గట్టు ఇప్పలపల్లి గ్రామం వరకు పాదయాత్ర చేసి తలకొండపల్లి తాసిల్దార్ ఆఫీస్ ముట్టడిస్తామని తల్లోజు ఆచారి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో ఈ మధ్యకాలంలో రేషన్ దుకాణంలో బహిరంగంగా బియ్యం అమ్ముతున్న రేషన్ డీలర్ ను గ్రామస్తులు పట్టుకొని చట్టబద్ధంగా పోలీసులకు పట్టించడం జరిగింది.ఆ కేసు కొనసాగుతుండగా..వేరే వ్యక్తులకు ఆ డీలర్ ఇవ్వకుండా ప్రజలకు బియ్యం రాకుండా చేస్తున్న మండల అధికారులు,నాయకుల నిర్లక్ష్యంతో ఈనెల జూలపల్లి ప్రజలకు రేషన్ బియ్యం రావడంలేదని జూలపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.రెండు రోజుల వరకు గ్రామానికి రేషన్ బియ్యం రాకపోతే మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. ఆచారి మాట్లాడుతూ.. కల్వకుర్తి ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఇతర పార్టీల సర్పంచులను నాయకులను పార్టీ మాడితేనే అభివృద్ధికి సహకరిస్తానని పరోక్షంగా తెలపడం సమంజసం కాదు.నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలాల్. జిల్లా జర్నల్ సెక్రటరీ గోరేటి నర్సింహ. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్. జర్నలిస్ట్ విష్ణువర్ధన్ యాదవ్. విజయ్ యాదవ్. జూలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్. వెంకట్రావు పేట సర్పంచ్ ఇమ్మడి మహేష్.బిజెపి సీనియర్ నాయకులు. సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. శానమోని పాండు. శేఖర్ రెడ్డి. నీలకంఠం పాండు. పద్మ అనిల్.హరికాంత్. మల్లేష్ గౌడ్. శేఖర్ చారి. తిరుమణి రాఘవేందర్ గౌడ్. బూత్ అధ్యక్షుడు రాము. అక్బర్. అయిలు ఆంజనేయులు గౌడ్.

# పంట కుంటలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** పంట కుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి –మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండలం లోని రామచంద్రాపురం, ఆచార్లగూడెం గ్రామాలలో గురువారం రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నూరు శాతం సబ్సిడీ పై పంట కుంటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుంటల వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. కావునా రైతులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా భూగర్భజలాల నీటి శాతం తక్కువగా ఉన్నందున్న లైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన పెసర, కంది, మినుములు, నువ్వులు, కొర్రలు, జొన్నలు వంటి పంటల పై రైతులు దృష్టి సారించాలన్నారు. రైతులు ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల ను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణాధికారులు యం.శివ, దుర్గాభవాని, రైతు ప్రతినిధులు గరిడేపల్లి రామారావు, మాగం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యాదగిరి కుమార్తె జన్మదిన వేడుకల్లో తల్లోజు ఆచారి



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కల్వకోలు యాదగిరి పెద్ద కుమార్తె.మాన్విక జన్మదిన వేడుకల్లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని.మాన్విక తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి.మాన్విక ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో. ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలాల్. జిల్లా జర్నల్ సెక్రటరీ గోరేటి నర్సింహ. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్. జర్నలిస్ట్ విష్ణువర్ధన్ యాదవ్. విజయ్ యాదవ్. జూలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్. వెంకట్రావు పేట సర్పంచ్ ఇమ్మడి మహేష్.బిజెపి సీనియర్ నాయకులు. సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. శానమోని పాండు. శేఖర్ రెడ్డి. మంగళి పాండు. పద్మ అనిల్.హరికాంత్. మల్లేష్ గౌడ్. శేఖర్ చారి. తిరుమణి రాఘవేందర్ గౌడ్. బూత్ అధ్యక్షుడు రాము.అక్బర్.అయిలు ఆంజనేయులు గౌడ్.

# కాలువలో పడిపోయిన వృద్ధురాలిని రక్షించిన బ్లూ కోల్ట్ సిబ్బంది

## - గాయపడిన వృద్ధురాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



**వరంగల్, నేటి శుభోదయ :** వరంగల్ జిల్లా నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కాలువలో పడిపోయిన గుర్తు తెలియని వృద్ధురాలిని బ్లూ కోల్ట్ అధికారి రమేష్ అప్రమత్తంగా గమనించి వెంటనే రక్షించారు. అనంతరం ఆమెను సురక్షితంగా బయటకు తీసి చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె మాట్లాడలేని స్థితిలో ఉండటంతో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. వృద్ధురాలి వివరాలను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. సమయస్ఫూర్తితో స్పందించి వృద్ధురాలి ప్రాణాలను కాపాడిన బ్లూ కోల్ట్ అధికారి రమేష్‌ను స్థానికులు అభినందించారు.

## విత్తనాల విక్రయ వివరాలు తప్పనిసరిగా
# ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
### - డీలర్లకు ఏఓ నర్సయ్య ఆదేశం



**నిజామాబాద్, నేటి శుభోదయ :** సిరికొండ మండల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి నర్సయ్య ఆధ్వర్యంలో పెస్టిసైడ్, విత్తనాల (సీడ్స్) డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందించడంతో పాటు వ్యవసాయ శాఖ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని డీలర్లకు సూచించారు.ఈ సందర్భంగా ఏఓ నర్సయ్య మాట్లాడుతూ, రైతులకు విక్రయించిన ప్రతి విత్తనం వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. విక్రయాల రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకే వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు.యూరియా ఎరువుతో ఎలాంటి లింక్ ప్రొడక్టులు బలవంతంగా విక్రయించరాదని స్పష్టం చేశారు. రైతులను ఒత్తిడి చేసి ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి ఫిర్యాదులు వచ్చినా, తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలినా సంబంధిత డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు.వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు, తనిఖీలు, రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్ల సరఫరాలో పూర్తి స్థాయిలో సహకరిస్తామని సమావేశంలో పాల్గొన్న పెస్టిసైడ్, సీడ్స్ డీలర్లు హామీ ఇచ్చారు. సమావేశంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, మండలంలోని పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## ప్రతి రహదారి పచ్చని తోరణంగా ఉండాలి
### - అవెన్యూ ప్లాంటేషన్ పట్ల నిర్లక్ష్యంను సహించం



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** ప్రతి రహదారి పచ్చని తోరణంగా ఉండాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య ఆదేశించారు. మండలం లోని చెన్నారం లో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల కు రక్షణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ పంచాయతీలలో రహదారులకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్క ను సంరక్షించేందుకు కంచె ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పచ్చటి చెట్ల తో పచ్చని తివాచీల స్వాగతం పలుకుతున్నట్లుగా ప్రతీ గ్రామంలో ఉండేలా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నర్సరీలలో మొక్కలకు రక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హమీ పథక క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి శివారులో దేవాలయాన్ని ఢీ కొట్టిన వాహనం
### - ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను వెంటనే గుర్తించిన పోలీసులు





**తలకొండపల్లి, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ సమీపంలో ఉన్న కాళి కామాత దేవాలయాన్ని వాహనంతో కారు తో ఢీ కొట్టిన ఘటన చోటు చేసుకుంది.తలకొండపల్లి ఇన్స్పెక్టర్ వి.జానకి రామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఆమనగల్ షాద్నగర్ ప్రధాన రహదారి లో మంగళ వారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం అతివేగంగా,నిర్లక్ష్యంగా నడుపుతూ తలకొండపల్లి గ్రామ శివారులోని దేవకి గార్డెన్ సమీపంలో ఉన్న శ్రీ కాళికా మాత దేవి దేవాలయాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవాలయ గోడలు పూర్తిగా దెబ్బతిన్నాయిఈ ఘటనపై పెరుమండ్ల జంగయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, వెంటనే ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ జాషువా సంఘటనా స్థలం సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా వాహనాన్ని, ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను గుర్తించారు.డ్రైవర్ మిడ్జిల్ మండలం,వేముల గ్రామానికి చెందిన కేంగరి రాఘవేందర్ గా (షిఫ్ట్ కారు) గుర్తించబడ్డారు. కేసును త్వరితగతిన ఛేదించిన కానిస్టేబుల్ జాషువాను ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి మరియు తలకొండపల్లి గ్రామస్తులు అభినందించారు.

# సంగారెడ్డి లో జగన్నాథ రథయాత్ర ను ప్రారంభించిన జగ్గారెడ్డి







**సంగారెడ్డి, నేటి శుభోదయ :** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పూజలు నిర్వహించి రథయాత్రను ఘనంగా ప్రారంభించారు.ఈ రథయాత్ర సంగారెడ్డి కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమై, పట్టణ పురవీధుల గుండా పిఎస్ఆర్ (PSR) గార్డెన్ వరకు సాగింది. రథం కదిలిన వెంబడి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జగన్నాథ్ కీ జై' అంటూ హరినామ స్మరణ చేశారు. యాత్ర పొడవునా భక్తులు చేసిన భజనలు, ఆధ్యాత్మిక నాట్యాలు, సంకీర్తనలతో పట్టణ వీధులన్నీ భక్తిపారవశ్యంతో మారుమోగాయి. ముఖ్యంగా మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులలో ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వీక్షకులను అలరించాయి. భక్తులకు ఎక్కడికక్కడ ఇస్కాన్ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణంలో జగన్నాథ రథయాత్రను నిరంతరాయంగా నిర్వహిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న ఇస్కాన్ స్థానిక శాఖ ప్రతినిధులను జగ్గారెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన స్వయంగా భక్తి పాటలు పాడుతూ భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, ప్రముఖ నాయకులు కూన సంతోష్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఇస్కాన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వీవీ రెడ్డిని వరించిన 9 రికార్డులు





**ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ :** ఖమ్మం స్వరసుధ మ్యూజికల్ యూనిట్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి వెంకట్రామిరెడ్డి (వీవీ రెడ్డి)తన గానాలాపన తో తొమ్మిది రికార్డులు కైవసం చేసుకున్నారు. ఇటీవలి స్వరమధురిమ కల్చరల్స్ నిర్వహణలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా 15 గంటల నిర్విరామ దీర్ఘ గానవాహిని జరిగింది. ఇందులో ప్రధాన గాయకునిగా వీవీ రెడ్డి పది మందికి పైగా గాయనీమణులతో కలిసి 150 పైగా సినీ గీతాలు ఆలపించారు.పాతికేళ్ల అనుభవంతో సునాయాసంగా పదిహేను గంటలపాటు దృఢ సంకల్పంతో అనుకున్న లక్ష్యాన్ని అందుకున్నారు. నటుడు చిరంజీవి నటించిన చిత్రాల నుంచి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన సోలో, యుగళ గీతాలను జనరంజకంగా ఆలపించి అలరించారు. దీర్ఘ గాన ప్రక్రియ పూర్తి కాగానే భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూయస్యే బుకాఫ్ వరల్డ్ రికార్డ్స్, యూయన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,ఆసియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లను అతిథుల చేతులమీదుగా రెడ్డి స్వీకరించారు.కార్యక్రమ నిర్వహణ బాధ్యతతో పాటు సమన్వయకర్తగా ఇసనపల్లి నగేష్ వ్యవహరించగా మోర్లంపూడి నాగభూషణం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రెడ్డి రికార్డులు సాధించిన నేపథ్యంలో పలువురు కళాకారులు, కళా సంస్థల ప్రతినిధులు హర్షం వెలిబుచ్చుతూ అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ వైఎస్ఆర్ హయాంలో ప్రాజెక్టుల అవినీతి

- కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల ప్రగతి
- సీతారామ ప్రాజెక్టును సాకారం చేసిన దార్శనికుడు కేసీఆర్
- మాజీ రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఆనాడు కాంగ్రెస్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అవినీతి, దోపిడీకి గురి కునారిల్లిన ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులకు కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుగా పునర్జీవం పోసి ప్రగతి పథంలో నడిపించారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుని జలయజ్ఞం అని ధనయజ్ఞంగా మార్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేసి ప్రాజెక్టులను అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మార్చిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి గోదావరి జలాలను ఒడిసిపట్టి 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వేగంగా పనులు చేపట్టిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.9 వేల కోట్లు వెచ్చించి, 100 కిలోమీటర్లకు పైగా ప్రధాన కాలువలు, పంప్ హౌస్‌లు, పైప్‌లైన్లు, ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలను నిర్మించామని, అధిక సామర్థ్యం గల మోటార్లు, ఆధునిక యాంత్రిక పరికరాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రాజెక్టు పనుల్లో గణనీయమైన పురోగతి సాధించామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు. భూసేకరణ, అటవీ, పర్యావరణ అనుమతులు వంటి క్లిష్టమైన అంశాలను పరిష్కరించి, ప్రాజెక్టు నిర్మాణాన్ని 90 శాతం వరకు పూర్తి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతాంగానికి సాగర్ ఆయకట్టుకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించడం, వ్యవసాయాభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా కేసీఆర్ సీతారామ ప్రాజెక్టును రూపుదిద్దారని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు సీతారామ ప్రాజెక్టుకు తాము ఎంత మేర నిధులు ఖర్చు చేశారో చేసిన కృషి ఏమీ లేక ప్రజలకు చెప్పుకునే విషయాలు లేకపోవడంతో కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులనే తమ ఘనతగా చెప్పుకునే ప్రయత్నం కాంగ్రెస్ మంత్రులు చేయడం ప్రజలను మోసం చేయడమేనని ఎవరి కృషి ఏమిటో వాస్తవాలు ప్రజలకు స్పష్టంగా తెలుసని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

## నందిపేట తహసీల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నందిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన సందర్భంగా లోపాలను గుర్తించి,తహసిల్దార్,సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విధుల్లో నిర్లక్ష్యం వహించినా,అక్రమాలకు తావు కల్పించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ స్థలాలు,అసైన్డ్ భూములు కబ్జాకు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు.ఈ విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.రికార్డులను పక్కాగా నిర్వహిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.

## కాామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాల సాధనకై ఉద్యమిద్దాం



**నిజామాబాద్, నేటి శుభోదయ :** సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జాతీయ నాయకులు,కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 2వ వర్ధంతి సందర్భంగా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ..కామ్రేడ్ చంద్రశేఖర్ మరణం పార్టీకి,విప్లవోద్యమానికే కాకుండా,పీడిత వర్గాలకు ఎనలేని లోటన్నారు.కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సోదరులు నలుగురూ విప్లవోద్యమానికి తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు.కామ్రేడ్ చంద్రశేఖర్ అనేక సంవత్సరాలు అజ్ఞాతదళ జీవితం గడిపారన్నారు.అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా,సంయుక్త కిసాన్ మోర్చా సభ్యుడుగా రైతాంగ పోరాటాల్లో,ఇటీవల కాలంలో జరిగిన దేశవ్యాప్త రైతు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడన్నారు.ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణంకోసం ఎనలేని కృషి చేశారన్నారు.పీడితజన విముక్తికోసం,సమ సమాజం కోసం ఉద్యమించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాల సాధనలో పయనించడమే కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు నిజమైన నివాళి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్,డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న,నగర కార్యదర్శి ఎం.సుధాకర్,పీ.ఓ.డబ్ల్యు జిల్లా అధ్యక్షులు గోదావరి,పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు కే.గణేష్,పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా,టీయుసీఐ జిల్లా నాయకులు లింగం,నర్సక్క,గంగాధర్,పీ.డీ.ఎస్.యూ నగర అధ్యక్ష కార్యదర్శులు నసీర్,వినోద్ ఉపాధ్యక్షులు సృజన్,మనితేజ,శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులు, ఇళ్ల నిర్మాణంపై ఆందోళనకు సన్నద్ధం



**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని, ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, రైతు సంఘం, అంబేద్కర్ సంఘాల నాయకులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులకు ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం నుంచి ధ్రువపత్రాలు పొందిన లబ్ధిదారులకు స్థలాలను గుర్తించి చూపించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందించాలని కోరారు. పట్టణంలోని ప్రధాన రహదారులు అధ్వాన్నంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఈ నెల 18న పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్, నేటి శుభోదయ :** నందిపేట మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు.పాఠశాల ఆవరణను, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. బియ్యం బస్తాలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకూడదని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. చిన్నచిన్న లోపాలను గమనించిన కలెక్టర్, వాటిని సరి చేసుకోవాలని సూచిం చారు. బాలికలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. అనంతరం 7వ తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో భేటీ అయ్యారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పలు ప్రశ్నలు వేసి,విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు.వ్యక్తిగత భద్రత,ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని,తల్లిదండ్రులు,సంరక్షకులు తప్ప ఇతరులు ఎవరు వచ్చినా వారితో వెళ్లకూడదని జాగ్రత్తలు సూచించారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహుమతులను విద్యార్థినులకు అందించారు. ఇష్టపడి చదువుకోవాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని ఉద్బోధించారు. వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు.విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కాగా, పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవన సముదాయం పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఎంపీడీఓ శ్రీనివాస్





రావు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శాంతికుమారి ఉన్నారు.

## నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

**నిజామాబాద్, నేటి శుభోదయ :** జాతీయ ఆహార నూనెల మిషన్–ఆయిల్ పామ్ (NMEO-OP) పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ ఏడాది జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుని ఆయా మండలాలలో రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.దీంతో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు రైతులు ఉత్సాహం తో ముందుకు వస్తున్నారని అన్నారు. ఇప్పటికే 134.50 ఎకరాలలో 6725 ఆయిల్ పామ్ మొక్కలను నాటడం పూర్తయ్యిందని వివరించారు.2027 మార్చి నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఆయిల్ పామ్ వల్ల సమకూరే లాభాలను గుర్తించి,అనేక మంది ఔత్సాహిక రైతులు ఈ పంట సాగుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ డీ.డీలు చెల్లిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.ఇప్పటివరకు మొత్తంగా జిల్లాలో 6500 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగులో ఉందని,అదనంగా ఈ ఏడాది 2వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు కోసం సరిపడా రెండు లక్షల ఆయిల్ పామ్ మొక్కలను నర్సరీలో సిద్ధంగా ఉంచామని కలెక్టర్ తెలిపారు.సంప్రదాయ వరి పంటతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు వల్ల అధిక లాభాలు సమకూరుతాయని, వరికి ఇది మంచి ప్రత్యామ్నాయం అని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వం అనేక



రాయితీలు అందిస్తోందని,జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

## విశాలాక్షి మాతా సమేత శ్రీ కాశీ విశ్వనాథేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజలు

**షాద్ నగర్, నేటి శుభోదయ :** ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మండల బిజెపి అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విశాలాక్షి మాతా సమేత శ్రీ కాశీ విశ్వనాథేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం అర్చన మహామంగళహారతి నిర్వహించగా ఎంపీ డీకే అరుణ భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారుఅనంతరం స్వామివారి దర్శనం చేసుకున్న ఆమె రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు సుఖసంతోషాలతో ఉండాలని రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు దేశంలో శాంతి సామరస్యం నెలకొని ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారుఅలాగే కొత్తూరు మండలం సిద్దపూర్ గ్రామంలో డంప్ యార్డ్ వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు ఆలయ విశిష్టత చారిత్రక ప్రాముఖ్యత గురించి అర్చకులు ఎంపీకి వివరించారు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని ఆధ్యాత్మిక కేంద్రాల



అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని డీకే అరుణ పేర్కొన్నారుఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఎంపీ డీకే అరుణకు ఘన స్వాగతం పలికి ఆలయ అభివృద్ధి స్థానిక సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు ఎంపీ వాటిని సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు,కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా,ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,వార్డు సభ్యులు,గట్టు లక్ష్మి చంద్రయ్య,మోడీ వినోద దర్శన్,మైలారం శ్రీదేవి దయానంద్,గుండు జ్ఞానేశ్వర్, మైలారం దేవేందర్,అరవింద్ గౌడ్,శివ చారి,గట్టు శివలింగం,ఉప్పల రఘుగుప్త,మహేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజం, సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రజలందరూ కృషి చేయాలి

### - పోచారం ఐటీ కారిడార్ పీఎస్ ఇనస్పెక్టర్ కనకయ్య గౌడ్

**ఘట్కేసర్, నేటి శుభోదయ :** మేడ్చల్ జిల్లా కొర్రెముల లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, కొర్రెముల యువత సహకారంతో మీ సురక్ష – నేను సైతం 2.0 అవగాహన సదస్సు నిర్వహించారు. దాదాపు అయిదు వందల మంది విద్యార్థుల తో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోచారం సిఐ కనకయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ సుమతి ఆదేశాల మేరకు డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అవగాహనా సదస్సులను



నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేటి సమాజం లో డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశమనీ , విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండడమే కాకుండా తమ కుటుంబ సభ్యులను కూడా అప్రమత్తం చెయ్యాలనీ, మొబైల్ ఫోన్ లకు వచ్చే అనవసరమైన లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే 1930 నెంబర్ కు గానీ, 100 కు సమాచారం అందించాలని సీఐ కనకయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు నాగేశ్వర్ రావు, విజయకృష్ణ, పోచారం 8 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ కుమార్, శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఆధునిక నిర్మాణ సాంకేతికతతో నాణ్యమైన భవనాల నిర్మాణం : ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**నిజామాబాద్, నేటి శుభోదయ :** ఆధునిక నిర్మాణ రంగంలో వేగం,నాణ్యత,భద్రతకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో షేర్ వాల్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు.గురువారం మోపాల్ మండల కేంద్రంలో షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను స్థానిక సిఐ సురేష్,ఎస్ఐ సుస్మిత తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.నిర్మాణ పురోగతిని సంబంధిత అధికారులు,ఇంజనీర్లను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సంప్రదాయ ఇటుక నిర్మాణాలకు బదులుగా రీన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్,స్టీల్ ఆధారంగా నిర్మించే షేర్ వాల్ టెక్నాలజీ భవనాలకు అధిక బలం,మన్నికను అందిస్తుందని తెలిపారు.ఈ విధానంలో నిర్మించిన భవనాలు భూకంపాలు,బలమైన గాలులు,తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని చెప్పారు.ఈ సాంకేతికతతో నిర్మాణ పనులు వేగంగా పూర్తికావడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కూడా మెరుగ్గా ఉంటాయని,ప్రభుత్వ భవనాల నిర్మాణంలో ఇది మంచి ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు.ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనలో ఇటువంటి ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.పేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో కూడా షేర్ వాల్ టెక్నాలజీని అమలు చేసే అవకాశాలపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ



విధానాన్ని అమలు చేయడం ద్వారా లబ్ధిదారులకు తక్కువ సమయంలో నాణ్యమైన,సురక్షితమైన,మన్నికైన ఇళ్లను అందించే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.నాణ్యత,పారదర్శకత,వేగవంతమైన నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, పార్టీనాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరు రణభేరి ధర్నా విజయవంతం చేయండి

**- అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ,దినేష్ పటేల్ కులాచారి పిలుపు**

**నిజామాబాద్, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల తక్షణ విడుదల డిమాండ్ చేస్తూ శుక్రవారం నిర్వహించనున్న "ఇందూర్ రణభేరి" కార్యక్రమ పోస్టర్‌ను గురువారం బిజెపి ఇందూర్ జిల్లా కార్యాలయంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా,బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పత్రికా ప్రకటన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు తమ ఉన్నత విద్యను కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకుంటుండగా,ప్రభుత్వం ఇప్పటికీ వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకపోవడం దారుణమన్నారు.ఫలితంగా అనేక మంది విద్యార్థులు కళాశాలల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని,ఉన్నత విద్య,ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పేద,మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.17 న ఉదయం 9 గంటలకు జరిగే "ఇందూర్ రణభేరి" కార్యక్రమంలో ఇందూర్




పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి పాల్గొంటారు.విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులు,తల్లిదండ్రులు,ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ,నాగోల్ల లక్ష్మి నారాయణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్,బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి ఆమందు విజయ్ కృష్ణ,కార్పొరేటర్ బెల్లల్ శశాంక్, న్యాలం రాజు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి వేణుగోపాల్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వంశీ గౌడ్,విపుల్ రావు,రాకేష్,రాజ్ గణేష్,నాయకులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ 18వ, 19వ వార్డుల్లో సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన





**వైరా, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 18వ మరియు 19వ వార్డుల్లో చేపట్టనున్న సిమెంట్ కాంక్రీట్ (సి.సి.) రోడ్ల నిర్మాణ పనులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.కొద్ది రోజుల క్రితం ఈ రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ శిలాఫలకాన్ని ఆవిష్కరించగా, నేడు ఆ పనులకు ఛైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ శంకుస్థాపన చేసి నిర్మాణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు 18వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల శ్రీదేవి పిచ్చారావు 19వ వార్డు కౌన్సిలర్ చింతనిప్పు సులోచన చలపతి, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ గ తోటకూర శ్రీకాంత్, శ్రీనాథ్ నంద్యాల శ్రీనివాసరావు , గోరంట్ల లక్ష్మీనారాయణ షేక్ ఇమామ్ సాహెబ్ సంక్రాంతి నరసయ్య , ఎస్. పురుషోత్తమ్ రావు , ప్రసంగాలపాటి రవి షేక్ ఖాసీం , చింతనిప్పు రామారావు , తేళ్లూరి వీరయ్య మంద బ్రహ్మేశ్వరరావు షేక్ సత్తార్ సిద్ద సాహెబ్ చింతనిప్పు ప్రసాద్ కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి అలాగే ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.

# సలీం గార్డెన్ సమీపంలో రోడ్డు ప్రమాదం వ్యాపారి మృతి

**షాద్ నగర్, నేటి శుభోదయ :** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యాపారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్ధాపూర్ గ్రామం ఇంటి నెం.1–44కు చెందిన గుబ్బ మాణిక్యం మనయ్య (66) గురువారం కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారుఫిర్యాదు మేరకు ఈ నెల 15వ తేదీ రాత్రి సుమారు 8:15 గంటలకు గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి ఫోన్ చేసి తన కుమారుడు గుబ్బ పూర్ణ చందర్ (41) సిద్ధాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డులో సలీం గార్డెన్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైనట్లు సమాచారం అందించాడువెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మాణిక్యం మనయ్య తన కుమారుడు తలకు మరియు శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర రక్తస్రావ గాయాలతో అపస్మారక స్థితిలో పడివున్నట్లు గుర్తించాడు అక్కడ ఉన్న స్థానికులను విచారించగా అదే రోజు రాత్రి సుమారు 8 గంటల సమయంలో పూర్ణ చందర్ TG–07–B–1850 నంబరు గల మోటార్ సైకిల్‌పై కొత్తూరు నుంచి సిద్ధాపూర్ వైపు వెళ్తుండగా సలీం గార్డెన్ సమీపంలో వాహనంపై నియంత్రణ కోల్పోయి స్వయంగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు స్థానికుల సహాయంతో వెంటనే 108 అంబులెన్స్ ద్వారా పూర్ణ చందర్‌ను ప్రభుత్వ ఆసుపత్రి షాద్‌నగర్‌కు తరలించగా విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి బ్రాన్ డెడ్ గా నిర్ధారించారు తన కుమారుడు స్వయంగా మోటార్ సైకిల్‌పై నియంత్రణ కోల్పోయి కిందపడటమే ప్రమాదానికి కారణమై మరణించాడని ఫిర్యాదులో పేర్కొన్న మాణిక్యం మనయ్య ఆసుపత్రిలో ఉండటం వల్ల ఫిర్యాదు ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని తెలిపారు ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడంతో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

**షాద్‌నగర్, నేటి శుభోదయ :** ఇమ్మలనర్వ గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ ఘటనకు సంబంధించి బాధితుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత్లావత్ వెంకటేష్ (29), వ్యవసాయదారుడు తన తమ్ముడు పాత్లావత్ నరేష్ (27) రోడ్డు ప్రమాదానికి గురైనట్లు ఫిర్యాదు చేశాడు తేది జూలై 15 రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో తమ గ్రామస్థుడు సిద్ధు ఫోన్ చేసి ఇమ్మలనర్వ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో నరేష్ ప్రమాదానికి గురైనట్లు సమాచారం అందించినట్లు తెలిపాడు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న వెంకటేష్,నరేష్ ముఖం కుడి కాలు భాగంలో తీవ్ర రక్తస్రావ గాయాలతో పాటు శరీరంపై పలుచోట్ల గాయాలు ఉన్నట్లు గుర్తించాడు అనంతరం స్థానికుల సహాయంతో అతడిని ఇమ్మలనర్వలోని విజయ చంద్ర ఆసుపత్రికి తరలించారు అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ ద్వారా హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడుఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం నరేష్ శారీరక వైకల్యంతో బాధపడుతూ ప్రతిరోజూ జేపీ దర్గా వద్ద భిక్షాటన చేసి రాత్రి ఇంటికి నడుచుకుంటూ వచ్చేవాడు అదే క్రమంలో జూలై 15 రాత్రి సుమారు 10 గంటల సమయంలో జేపీ దర్గా నుంచి ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా జేపీ దర్గా వైపు నుంచి అధిక వేగంతో వచ్చిన గుర్తుతెలియని వాహనం నిర్లక్ష్యంగా ఢీకొట్టిందని అనంతరం డ్రైవర్ వాహనంతో అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారుఈ ప్రమాదంలో నరేష్ తీవ్రంగా గాయపడగా బాధితుడి సోదరుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వాహనం డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# మరణానంతరం కూడా ఇద్దరికీ వెలుగునిచ్చిన మహోన్నత నిర్ణయం



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం కార్పొరేషన్ 53వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టయ్య చిన్న తమ్ముడు చంద్రకాని శ్రీనివాస్ తెల్లవారు జామున గుండెపోటుతో కన్నుమూశారు . వారి మరణం కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది . వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప మానవతా నిర్ణయం అందరికీ ఆదర్శంగా నిలిచింది . ఖమ్మం నేత్రనిధి నిర్వాహకులకు సమాచారం అందించి వారి నేత్రాలను దానం చేయించారు . ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు వెలుగు ప్రసాదించే అవకాశం లభించింది . మరణానంతరం కూడా సమాజానికి సేవ చేసే ఈ మహోన్నత నిర్ణయం నిజంగా అభినందనీయం . ఈ సందర్భంగా ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు , మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ , ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్, దివంగత చంద్రకాని శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు . అలాగే నేత్రదానం వంటి మహోన్నత సేవకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను హృదయపూర్వకంగా అభినందించారు .

## మేర యువ భారత్ లో యువ వాలంటీర్ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం, నేటి శుభోదయ :** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (మై భారత్), మేరా యువ భారత్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యక్ర మాల అమలు కోసం గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల నిర్మాణం కోసం యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు ఆహ్వానించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల మేరా యువ భారత్ అధికారి మద్దుల వెంకట్ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం దేశ నిర్మాణంలో యువత భాగ స్వామ్యాన్ని పెంచడం, నైపుణ్యాలను మెరుగు పరచడం ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకువెళ్లడం ప్రతి గ్రామంలో యువజన సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, యువతకు సామాజిక సేవ వైపు తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. వయసు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. విద్య అర్హత కనీసం పదో తరగతి ఉత్తీర్ణత ఖమ్మం ఉమ్మడి జిల్లాకు చెందిన వారై ఉండాలని, సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉండాలి. దరఖాస్తు విధానం, అభ్యర్థులు మై భారత్ అధికారిక పోర్టల్ హెచ్ టిటిటిపి// మై భారత్. జి వోవి. ఇన్ కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ దరఖాస్తును సమర్పించాలని ఇందులో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. చివరి తేదీ 20 జూలై 2026 ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం 5000రూపాయలు, కాలవ్యవధి రెండు సంవత్సరాలు, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుంది. వివరా లకు మేరా యువ భారత్ ఖమ్మం కార్యాలయం ఫోన్ నెంబర్ 91773 29258 సంప్రదించలన్నారు.

## నాయకులు ముందుగా కుటుంబ సభ్యుల ఓటరు వివరాలు సమర్పించాలి - మెతుకు ఆనంద్





**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వికారాబాద్ మండలంలోని నారాయణపూర్, పులుసు మామిడి గ్రామాల్లో పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ముందుగా తమ కుటుంబ సభ్యుల ఓటరు నమోదు వివరాలను పూర్తి చేసి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని సూచించారు.ప్రతి బూత్‌కు అనుమానాస్పద ఓటర్ల జాబితాను అందజేసిన నేపథ్యంలో వాటిని జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్లు మాత్రమే జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఒకే వ్యక్తికి రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉండటం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.నారాయణపూర్, పులుసు మామిడి గ్రామాల్లో ఇప్పటికే 70 శాతానికి పైగా ఓటరు వివరాల డిజిటలీకరణ పూర్తికావడం సంతోషకరమని ఆయన తెలిపారు. డిజిటలీక రణ అనంతరం కూడా ఓటరు వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దుకునేందుకు ఇంకా అవకాశం ఉందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకో వాలని మెతుకు ఆనంద్ కోరారు.

## కంటి దానం చేసి నలుగురికి వెలుగునిచ్చిన చంద్రకాని శ్రీనివాస్ యాదవ్

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగర 53వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు చంద్రకాని శ్రీనివాస్ యాదవ్ మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు గొప్ప మానవతా దృక్పథంతో కంటి దానం చేశారు. ఆయన నేత్రాలను వైద్యులకు అందజేయడంతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం లభించింది.ఈ సందర్భంగా 42వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు లింగరాజు మాట్లాడుతూ శ్రీనివాస్ యాదవ్ సేవాభావం కలిగిన నాయకుడని, మరణానంతరం కూడా కంటి దానం ద్వారా సమా జానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని అభినందిస్తూ, ప్రజలు కూడా అవయవ దానం పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. చంద్రకాని శ్రీనివాస్ యాదవ్ మృతికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## కాటేదాన్ డివిజన్ పరిధిలోని టాటా నగర్ లో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

### - ప్రత్యేక పూజలు చేసిన కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్, నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్ టాటా నగర్ లో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న 'శ్రీ జగన్నాథ రథయాత్ర' సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదములు తీసుకున్న కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. జగన్నాథ రథయాత్ర సందర్భంగా భక్తుల కోలాహ లం, హరేకృష్ణ నామస్మరణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో,భక్తుల కీర్తనలు,ఆధ్యాత్మిక ప్రవచనాలు,సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి అని అన్నారు.స్వామివారికి మహా హారతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షులు ఉప్పల్ శీను,కిలారి వెంకటరమణ, భీమ, రాయుడు, నరేష్, వీరస్వామి,మోహన్,రిషి,గణేష్,సుధామా,బాపి బాబు,నీళ్ల



సిద్ధూ,రామ్, పింటూ, దిలీప్,పింటు,పెద్ద ఎత్తున ఒరిస్సాకు చెందిన జగన్నాథ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి - కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం నిర్వహించారు.భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో, అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయడంతో పాటు అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు. అలాగే మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటి ధృవీకరణ కార్యక్రమాన్ని సమ ర్థవంతంగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి అందే దరఖాస్తులను సకాలంలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.మండలాల వారీగా ఓటరు జాబితా సవరణ పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా



నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డీఆర్వో స్వర్ణలత, ఆర్డీవో వాసుచంద్ర, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ హాలి, మండల తహసీల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** పూరి జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్.నా ర్సింగ్ సర్కిల్ పరిధిలోని మై హోమ్ అవతార్ గేటెడ్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించిన శ్రీ పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం,ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారి రథయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భక్తిశ్రద్ధలతో స్వామివారికి నమస్క రించి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ..జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజ లందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,సకా లంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం,పాడి పరిశ్రమతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అదేవిధంగా



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా,సుభి క్షంగా జీవించాలని,నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు జగన్నాథ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నార్సింగ్ సర్కిల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు,జగన్నాథ స్వామివారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పోచంపాడు ప్రాజెక్టు, పుష్కర ఘాట్లను పరిశీలించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్





**నిజామాబాద్, నేటి శుభోదయ :** వచ్చే సంవత్సరంలో నిర్వహించ నున్న గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన భద్రత,ట్రాఫిక్ నియంత్రణ,రద్దీ నిర్వహణతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పోచంపాడు (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు),పుష్కర ఘాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పుష్కర ఘాట్ల నిర్మాణ పరిస్థితులు,భక్తుల రాకపోక లకు అనువైన మార్గాలు,వాకింగ్ ట్రాక్‌లు,వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు,అత్యవసర సేవల కోసం ఏర్పాటు చేయాల్సిన సదుపా యాలు,హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించి సంబంధిత అధికారు లకు పలు సూచనలు చేశారు.పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశమున్నందున భద్రతా చర్యలు,ట్రా ఫిక్ నిర్వహణ,సీసీ కెమెరాల ఏర్పాటు,కమాండ్ కంట్రోల్ వ్యవస్థ,తాత్కాలిక పోలీస్ సహాయ కేంద్రాలు,వైద్య శిబిరాలు,తా గునీరు,పారిశుద్ధ్యం,అత్యవసర స్పందన బృందాల ఏర్పాటుపై ముందస్తు కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉంటుందని పోలీస్ కమి షనర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి,ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి,మెండోరా ఎస్సై సుహాసిని,ఇరి గేషన్ శాఖకు సంబంధించిన డి.ఈ సురేష్,ఏ.ఈ సుశాంత్ కుమార్,వంశీ,పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,సంబంధిత అధికారులు ఉన్నారు.

## హుడా కాలనీలో మసీదు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం వినతి



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలోని హుడా కాలనీలో గత 30 సంవత్సరాలుగా హిందూ,ముస్లిం,క్రైస్తవ సోదరులు సామరస్య వాతావరణంలో కలిసి జీవిస్తున్నారని,అదే స్ఫూర్తితో ముస్లిం సోదరుల ప్రార్థనల కోసం మసీదు నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని స్థానిక ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు.కాలనీలో ఇప్పటివరకు మసీదు లేకపోవడంతో,ముఖ్యంగా వృద్ధులు,చిన్నారులు ప్రతిరోజూ నమాజ్ నిర్వహించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వివరించారు. మసీదు నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి,అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తీగల శివకుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ..హుడా కాలనీలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావంతో జీవిస్తున్నారని,"మనమంతా అన్నదమ్ములమే" అనే భావనతో ప్రతి ఒక్కరూ కలిసిమెలసి ఉండాలని అన్నారు. ముస్లిం సోదరుల న్యాయమైన విజ్ఞప్తికి తన పూర్తి మద్దతు ఉంటుందని,వారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.హుడా కాలనీలో ఇప్పటికే హిందూ సోదరుల కోసం హనుమాన్ ఆలయం,క్రైస్తవ సోదరుల కోసం ప్రార్థనా మందిరం ఉన్న నేపథ్యంలో,ముస్లిం సోదరుల ప్రార్థనల కోసం కూడా మసీదు ఏర్పాటుకు తగిన స్థలాన్ని కేటాయించాలని వినతిలో కోరారు.ఈ కార్యక్రమంలో హుడా కాలనీ ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,ముస్లిం పెద్దలు,యువకులు,స్థానిక ప్రజలు,మైనారిటీ నాయకులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరి లక్ష్యం డంపింగ్ యార్డ్ రద్దు...



**షాద్నగర్, ఖమ్మం, నేటి శుభోదయ :** అందరి లక్ష్యం డంపింగ్ యార్డ్ రద్దని దాన్ని సాధించేందుకు పార్టీలకతీతంగా పోరాడుదామని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అన్నారు.డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపేందుకు గురువారం ఆమె మండలంలోని సిద్దాపూర్ గ్రామానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆమెకు డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతు తెలిపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిద్ధాపూర్ చుట్టూ ఉన్న సుమారు 50 గ్రామాలకు డంపింగ్ యార్డ్ ఎఫెక్ట్ ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు చిన్న సన్నకారు రైతులే ఉన్నారని పొట్ట కొట్టి వారి జీవితాలను రోడ్డున వేయొద్దని వేడుకున్నారు. మేమంతా ఒక తల్లి పిల్లలమని పార్టీ జెండా, ఎజెండా పక్కనపెట్టి పోరాడుదామని పిలుపునిచ్చారు.రైతు కాండువతో చలో సెక్రటేరియట్ గాని చలో కలెక్టరేట్ అని ఏ ఒక్కరు పిలుపునిచ్చిన లక్ష మందితో విజయవంతం చేయాలని అన్నారు.భార్యా పిల్లలను వదులుకొని పనిచేస్తున్నామని ప్రభుత్వం జీవో నెంబర్ 641 రద్దు చేయకపోతే చివరకు ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమవుతామని హెచ్చరించారు.డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతు తెలిపీన ఎంపీ డీకే అరుణమ్మకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## సుందరయ్యనగర్ లో సిసి రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంలో ప్రత్యేక నిధుల నుండి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి సహకా రంతో మంజూరైన నిధులతో ఆరుట్ల సుందరయ్యనగర్ శరవేగంగా జరుగుతున్న సిసి రోడ్డు ని ర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ ప్రధానకార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీనాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డిగారి సహకారంతో ఆరుట్ల గ్రా మాన్ని అన్ని విధాలుగా అన్ని మౌలిక వసతులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయిస్తాం అనిఅ న్నారు కార్యక్రమంలో గ్రామకార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన ఈఇబ్రహీంపట్నంమా ర్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ ఎంపిటిసి లాలగారి శ్రీకాంత్ ఇందిరమ్మకమిటీ సభ్యు లు బుట్టి కృష్ణముదిరాజ్ కంబాలపల్లి బుగ్గరాములు కోరే బాబు కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు మార సురేష్ కాంగ్రెస్ నాయకులు లచ్చగారి జంగారెడ్డి పంబాల కిషోర్ మహమ్మద్ అశ్రఫ్ ఆర్ల బీరుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిఎఆర్–ఐఐఆర్ఆర్ 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మొక్కల పెంపకం కార్యక్రమం



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** హైదరాబాద్‌లోని ఐసిఎఆర్–ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐసిఎఆర్–ఐఐఆర్ఆర్) యొక్క 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని,పర్యావరణ సుస్థిరత,వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం,జీవావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతలో భాగంగా ఈ సంస్థ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది.శాస్త్రవేత్తలు,సాంకేతిక అధికారులు,పరిపాలనా సిబ్బంది,విద్యార్థులు, సహాయక సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సంస్థ ప్రాంగణం,పరిశోధనా క్షేత్రాల అంతటా విభిన్నమైన,దేశీయ,పర్యావరణ ప్రాముఖ్యత కలిగిన మొక్కలను నాటారు.సంస్థలో పచ్చదనాన్ని పెంచడం,జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడం,కార్బన్ నిల్వను మెరుగుపరచడం,ఆరోగ్యకరమైన, మరింత సుస్థిరమైన పరిశోధనా వాతావరణాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యాలు.శాస్త్రీయ నైపుణ్యాన్ని పర్యావరణ బాధ్యతతో అనుసంధానించాలనే ఐసిఎఆర్–ఐఐఆర్ఆర్ యొక్క దార్శనికతను ఈ మొక్కల పెంపకం కార్యక్రమం ప్రతిబింబిస్తుంది.అత్యాధునిక వరి పరిశోధనను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా,సుస్థిర సహజ వనరుల నిర్వహణను ప్రోత్సహించడానికి,వాతావరణ మార్పుల నివారణ,జీవావరణ పరిరక్షణపై జాతీయ ప్రయత్నాలకు తోడ్పడటానికి ఈ సంస్థ కట్టుబడి ఉంది.నాటిన ప్రతి మొక్క పర్యావరణాన్ని పరిరక్షించడానికి,వ్యవసాయ భూభాగాల స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి తీసుకున్న సామూహిక ప్రతిజ్ఞకు ప్రతీక.ఈ మొక్కల పెంపకం కార్యక్రమం,సంస్థ యొక్క 98 ఏళ్ల శాస్త్రీయ ఆవిష్కరణల వారసత్వానికి,ప్రస్తుత,భవిష్యత్ తరాల ప్రయోజనం కోసం సుస్థిర వ్యవసాయం,పర్యావరణ పరిరక్షణ పట్ల దాని నిరంతర అంకిత భావానికి తగిన నివాళి అర్పించారు.

## జగన్నాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్



**షాద్నగర్, నేటి శుభోదయ :** జగన్నాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా,శాంతి, ఆనందాలతో నిండాలని మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్ ఆకాంక్షించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీసీ కాలనీలోని శ్రీ జగన్నాథ స్వామి వారిని మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ రథయాత్ర ద్వారా ప్రతి ఒక్కరికీ శాంతి, మానసిక బలం, మరియు కొత్త ఆశలు అందించాలనే ఉద్దేశ్యంతో సాగుతుందని వారు పేర్కొన్నారు. జగన్నాథ స్వామి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరి హృదయానికి శాంతిని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ కౌన్సిలర్స్ శివ, గోపాల్,సుధీర్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,వెంకట్రామిరెడ్డి,మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,నాయకులు బిక్షపతి,ఒడిస్సా శంకర్,వేణు, తదితరులు పాల్గొన్నారు

## వర్షాలు సమృద్ధిగా కురవాలని గుంజపడుగు గ్రామంలో గాలి దేవుడు, చిన్నయ్య - పెద్దయ్య దేవుళ్లకు మొక్కులు





**మంథని, నేటి శుభోదయ :** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు కలిసి గ్రామ దేవతలైన గాలి దేవుడు, చిన్నయ్య–పెద్దయ్య దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఈ మొక్కులు పెట్టుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండెవెన సంధ్య బానేష్, మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, సాదుల తిరుపతి, నీరటి స్వామి, సాదుల ఓదెలు, పెయ్యాల సంతు, మట్ట తిరుపతి, శ్రీను జన్నే, మరాఠీ శ్రీను, అలాగే ముదిరాజ్ పెద్దమనుషులు సాదుల చంద్రయ్య, మబ్బు బాణయ్య, ఊదరి శంకర్, కొంతం రాజు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి నిత్యవసర వస్తువులు పంపిణీ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం సిద్దిక్ నగర్ గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సోదరుడు నంచర్ల మల్లికార్జునచారి ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడు తుండడంతో గత నెల రోజుల క్రితం ఒక కిడ్నీ ని పూర్తిగా తీసివేయడం జరిగింది. విషయం తెలుసుకున్న కొణిజర్ల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మల్లికార్జున్ ను పరామర్శించడానికి వెళ్లి వాళ్లకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, అరకింటా బియ్యం మల్లికార్జున కుటుంబ సభ్యులకు అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నెమలికొండ రామకృష్ణ చారి,దిగుట్ల లక్ష్మయ్య చారి,వేగ్గలం నాగ బ్రహ్మ చారి,సత్తేనపల్లి వీరచారి,సత్తేనపల్లి కృష్ణ చారి,గన్నవరపు రామచారి,సత్తేనపల్లి విష్ణు చారి, రంగు సత్యనారాయణచారి, నంచర్ల నరసింహ చారి,పంచాంక్షరీ వెంకట చారి, దిగుట్ల నాగ చారి,సత్తేనపల్లి కృష్ణమా చారి,సత్తేనపల్లి నాగేశ్వరరావు,కొత్తపల్లి కృష్ణ చారి, తూముల వైకుంఠ చారి, శ్రీ రామోజు వెంకట చారి,నంచర్ల నాగ చారి,సత్తేనపల్లి సంగయ్య చారి,బైరోజు ఉపేంద్ర చారి పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన కోతి కిశోర్



**హైదరాబాద్, నేటి శుభోదయ :** రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ నాయకుడు,బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కోతి కిశోర్ గౌడ్ మాజీ ఎంపీ, పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ ఇంఛార్జి రావుల చంద్రశేఖరరెడ్డి,నాయకుడు గౌతంప్రసాద్ లతో కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## దేవక్కపేట్ అటవీ ప్రాంతంలో 9 నాటు తుపాకులు స్వాధీనం.




**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు,సిసీఎస్,భీమ్‌గల్ పోలీస్ లు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ లో భీంగల్ పరిధిలోని దేవక్కపేట్ గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు అటవీ ప్రాంతంలో అనుమనస్పదంగా సంచరిస్తున్న కొందరు వ్యక్తులని పట్టుకొని వారిని తనిఖీ చేయగా వారి వద్ద 9 నాటు తుపాకులు లభించాయి. అట్టి ఆయుధాలకు ఎలాంటి చట్టబద్ధమైన లైసెన్సులు లేకపోవడం వలన వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి 9 మంది నిందితులని,అట్టి ఆయుధాలని రిపేర్ చేసిన మరొక నిందితుడు రాజు ని కూడా అరెస్ట్ చేసి రేమండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు.ప్రాథమిక విచారణలో నిందితులు అడవి జంతువులు,ఇతర వన్యప్రాణులను వేటాడేందుకు వాటిని ఉపయోగించేవారని,ఇటీవల దేవక్కపేట్ అటవీ ప్రాంతంలో చిరుతపులి మృతి చెందిన ఘటన అనంతరం పోలీసులు,అటవీ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తమ వద్ద ఉన్న లైసెన్స్ లేని నాటు తుపాకులను అడవిలో దాచిపెట్టేందుకు తీసుకెళ్తుండగా పోలీసులకు చిక్కినట్లు విచారణలో వెల్లడించారు.ఇట్టి ఆపరేషన్ ను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆద్వర్యంలో సి.సి.యస్ ఏ.సి.పి పి.శ్రీశైలం,ఆర్మూర్ ఏ.సి.పి జె.వేంకటేశ్వర రెడ్డి,సిఐలు సురేష్,పి.సత్యానారాయణ గౌడ్,సాయినాథ్,ఎస్సె సి.హెచ్ తిరుపతి లు ఉన్నారు.సి.సి.యస్,భీంగల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సి.పి అభినందించారు. ప్రజలకు విజ్ఞప్తి....లైసెన్స్ లేకుండా ఎలాంటి ఆయుధాలను కలిగి ఉండటం,వాటిని ఉపయోగించడం,దాచిపెట్టడం లేదా తరలించడం చట్టరీత్యా నేరం.ఇటువంటి అక్రమ ఆయుధాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లలో తెలియజేయాలని పోలీసులు ప్రజలను కోరారు.

## ఎంపీ వద్దిరాజును సన్మానించిన యువ నాయకులు



**హైదరాబాద్, నేటి శుభోదయ** రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రను యువ నాయకులు పలువురు కలిసి సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన పోట్రు ప్రవీణ్, దుగ్గిదేవర యుధిష్టర్ తదితరులు ఎంపీ రవిచంద్రకు తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.వరంగల్ నగర వాస్తవ్యులు గుడిశాల రాజు,విక్రమ్,ఏరుకొండ వినయ్, జనగాం మణి తదితరులు ఎంపీ రవిచంద్రకు భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ఖైరతాబాద్ బీఆర్ఎస్ నాయకులు సూర్య విష్ణు,పీ.శ్రీరామ్ తదితరులు ఎంపీ వద్దిరాజు శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## ఎంపీ వద్దిరాజును సన్మానించిన ప్రభుత్వ మాజీ విప్ రేగా

**హైదరాబాద్, నేటి శుభోదయ** రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా,పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రను పినపాక మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్, పార్టీ సీనియర్ నాయకులు రేగా కాంతారావు గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, కాంతారావుతో కలిసి వచ్చిన మహేశ్వరం సాయినాథ్, స ంగీత్, గ ంధ సిరి రేవతిలు ఎంపీ రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.



## దుబాయ్‌లో ఉద్యోగాల భర్తీకి వాక్ -ఇన్ ఇంటర్వ్యూలు

### - జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

**మంథని / పెద్దపల్లి, నేటి శుభోదయ :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్‌లో గల ఒక ప్రముఖ కంపెనీలో ఖాళీగా ఉన్న విదేశీ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన 'తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు జరుగుతాయని, ప్రస్తుతం క్లీనర్స్, టైల్ మేసన్, ఆల్ రౌండర్ మేసన్, బ్లాక్/ప్లాస్టర్ మేసన్, స్టీల్ ఫిక్సర్, షట్టరింగ్ కార్పెంటర్, ప్లంబర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, పెయింటింగ్ కార్పెంటర్, మిగ్ (ఎంఐజీ ) వెల్డర్, జనరల్ హెల్పర్ విభాగాల్లో మొత్తం 500 మంది అభ్యర్థుల అవసరం ఉందని తెలిపారు.ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నైపుణ్య గ్రేడ్ ప్రకారం ఓవర్ టైంతో పాటు వేతనం అందించబడుతుందని, వసతి, రవాణా, భోజన సౌకర్యం యజమాని ద్వారా కల్పించబడుతుందని, రోజుకు 9 గంటల పని, అదనంగా ఓవర్ టైం ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ట్రేడ్లలో అనుభవం కలిగి ఉండాలని సూచించారు.ఈ నియామక ప్రక్రియ 'వాక్-ఇన్ ఇంటర్వ్యూ' ద్వారా జరుగుతుందని, ఇంటర్వ్యూలు జూలై 21న హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న 'టామ్ కామ్ (టామ్ కామ్ )' కార్యాలయంలో నిర్వహించబడుతాయని, ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, పాస్‌పోర్ట్, విద్యార్హత, అనుభవ ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని,



మరిన్ని వివరాలకు 8328602231, 9440050951, 9440051452 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్యుమరేటర్ ఫారాల నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

**కేశంపేట, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్‌పేట గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేటర్ ఫారాల నమోదు ప్రక్రియను గురువారం కేశంపేట తహసీలార్ టి. రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి సేకరిస్తున్న దరఖాస్తు ఫారాల నమోదు తీరును, వివరాల నమోదు విధానాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి వారి వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఎన్యుమరేటర్లు, బీఎల్‌వోలు సమన్వయంతో పని చేసి నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి అవసరమైన పత్రాలు సమర్పించి సకాలంలో ఫారాలను పూర్తి చేయాలని కోరారు.ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్



దండే రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల పెంటయ్య, వార్డు సభ్యుడు జింకల యాదయ్య, నాయకులు ఎల్లన మోని శ్రీహరి, బీఎల్‌వోలు విజయలక్ష్మి , గంటేల జంగయ్య, కుమ్మరి శ్రీనివాసులు, ఇతర సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## మంచిప్ప - కొండెం చెరువు ప్రాజెక్టును పాత డిజైన్‌తోనే పూర్తి చేస్తాం

### - ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**నిజామాబాద్, నేటి శుభోదయ :** రైతులకు తక్కువ వ్యయంతో శాశ్వత సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి స్పష్టం చేశారు.మోపాల్ మండలం మంచిప్ప గ్రామంలోని కొండెం-మంచిప్ప చెరువు ప్రాంతాన్ని సందర్శించి రైతుల సమస్యలు,వినతులను స్వీకరించి ప్రాజెక్టు పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....2009-2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన అసలు డిజైన్‌తో ఈ ప్రాజెక్టు పనులు వేగంగా సాగాయని,సుమారు రూ.1,300 కోట్ల అంచనాతో ప్రతిపాదించిన ప్రాజెక్టులో దాదాపు రూ.900 కోట్ల వ్యయంతో 85 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు.అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అసలు డిజైన్‌ను రద్దు చేసి రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు స్వరూపాన్ని మార్చిందని విమర్శించారు.రీడిజైన్ కారణంగా ప్రాజెక్టు వ్యయం రూ.3,000 కోట్ల వరకు పెరిగిందని,దాదాపు రూ.1,800 కోట్ల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ రైతులకు ఉపయోగపడే విధంగా పనులు పూర్తి కాలేదని ఆరోపించారు.తక్కువ ఖర్చుతో పూర్తయ్యే పనులను భారీ వ్యయంతో మార్చడం వెనుక కమీషన్ల రాజకీయమే ప్రధాన కారణమని విమర్శించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని,అందుకే గతంలో కాంగ్రెస్ రూపొందించిన పాత డిజైన్‌ను పునరుద్ధరించి అదే ప్రణాళిక ఆధారంగా ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ మేరకు నీటిపారుదల శాఖ ఇంజనీర్లకు సాంకేతిక ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.రైతుల విజ్ఞప్తి మేరకు మంచిప్ప-కొండెం చెరువు ప్రాజెక్టు ద్వారా సిరికొండ,ధర్పల్లి మండలాలకు ఓపెన్ కెనాల్ ద్వారా సాగునీరు అందించే అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.గుంట భూములు కోల్పోకుండా,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే సిరికొండ,ధర్పల్లి,ఇందల్వాయి,డిచ్‌పల్లి మండలాల్లోని సుమారు



85 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు.దాదాపు 50 కిలోమీటర్ల మేర ఓపెన్ కెనాల్స్ నిర్మించడం ద్వారా నీటి నిల్వలు పెరిగి వ్యవసాయానికి శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.త్వరలో సాంకేతిక ప్రణాళికలను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రజాధనాన్ని వృథా చేసే విధానాలకు బదులుగా రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి నమూనానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేసిన వారు,కాళేశ్వరం ప్రాజెక్టులో అనుసరించిన విధానాన్నే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో కూడా అమలు చేయడానికి ప్రయత్నించారని,దాని ఫలితంగా వ్యయభారం పెరిగి ప్రాజెక్టుల లక్ష్యం దెబ్బతిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పారదర్శకత,శాస్త్రీయ ప్రణాళిక,రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకొని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ విధానం రద్దు చేయాలి

**మంథని/ గోదావరిఖని, నేటి శుభోదయ :** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులపై అమలు చేస్తున్న రోజుకు రూ.300 పెనాల్టీ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి సీఎండీకి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా వివిధ విభాగాల్లో అరకొర వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, చెల్లింపు సెలవులు, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో విధులకు హాజరు కాకపోయినా రోజుకు రూ.300 చొప్పున పెనాల్టీ విధించడం అమానుష చర్య అని పేర్కొంటూ, వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.సింగిల్ మెన్ టెండర్ కింద స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, పార్కులు, ఆస్పత్రులు తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ పెనాల్టీ కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారికి కనీస వేతనాలు, సెలవులు అమలు చేయడంతో పాటు పెనాల్టీ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మొదటి క్యాటగిరి వేతనం అమలు చేస్తామని కోల్ ఇండియా స్థాయిలో




హామీ ఇచ్చి 13 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా మొదటి క్యాటగిరి వేతనం అమలు చేసి, క్యాజువల్ లీవులు మంజూరు చేయడంతో పాటు కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా సింగరేణి ఆస్పత్రుల్లో వైద్య సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎండీకి రాసిన లేఖలో మద్దెల దినేష్ కోరారు.

# అప్రమత్తంగా లేకపోతే ఓటు తొలగిపోయే ప్రమాదం

## - మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, నేటి శుభోదయ :** ఎస్ఐఆర్ ప్రక్రిను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ నగరంలోని 20వ డివిజన్ లో గల పలు బూత్ లలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.డివిజన్ అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో గురువారం డివిజన లోని పలు 78,79, బూత్ లలో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలను(బిఎల్ఓ)బూత్ లెవల్ అధికారులు ఓటర్లకు గత పది రోజుల నుండి అందజేశారు.ఈ నేపథ్యంలో నరేందర్ ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓ లతో కలిసి పూర్తి చేశారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ..తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతోంది.ఇందులో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్ఓలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలు అందిస్తున్నారు. వీటిని ఓటర్లు పూర్తి చేసి మళ్లీ బీఎల్ఓకు అందించాలని . ఒకవేళ మీరు ఎస్ఐఆర్లో పాల్గొనకపోతే ఓటు హక్కు కోల్పోతారని ఓటర్లకు అవగాహన కల్పించారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటరు జాబితాలో ఏమైనా



తప్పులు ఉంటే సరిచేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా లేకపోతే ఓటు తొలగిపోయే ప్రమాదం ఉందని అలాంటప్పుడు ఓటర్లుప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు, సంతోష్,బిఎల్ఓలు, మరియు బీఎల్ఎలు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పల్లె దవాఖానాల్లో వైద్యులను నియమించాలి

## - దవాఖానా సమస్యల పై సిపిఎం సర్వే

**భద్రాచలం, నేటి శుభోదయ :** పట్టణ జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్లను నియమించాలని, పల్లె దవాఖానాకు పర్మినెంట్ డాక్టర్ ను నియమించాలని, ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి పల్లె దవాఖానాలో కాంటెంజెన్సీ పోస్టులను భర్తీ చేయాలని, పల్లె దవాఖానాలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి , పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలోని మారుతీ నగర్ ,కంబాలపాడు, కళ్యాణ మండపం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ (పల్లె దవాఖానా) లను సందర్శించి సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేలో సిపిఎం బృందం దృష్టికి వచ్చిన సమస్యలపై నాయకులు మాట్లాడుతూ పాలకులు వైద్యానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పల్లె దవాఖానాల ద్వారా చిన్న పిల్లలకు, ప్రెగ్నెంట్ మహిళలకు టీకాలు దించటం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం తోపాటు షుగర్, బిపి, హెచ్ఐవి ,హెచ్ బి ఎస్ఏజి, సికిల్ సకేమియా, హెచ్బిహెచ్, ఆర్బిఎస్, సిపిజి ,మలేరియా, డెంగ్యూ మొదలగు 12 రకాల టెస్టులు చేయడం జరుగుతుందని అన్నారు. యాంటీ రాబిస్ టీకాలతోపాటు 98 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. ఫీల్డ్ వర్క్ చేసే ఆరోగ్య కార్యకర్తలు (హెల్త్ వర్కర్స్) పెరిగిన జనాభాకు అనుగుణంగా లేకపోవడం వలన ప్రైమరీ హెల్త్ సెంటర్ (పల్లె



దవాఖాన) సేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందటం లేదని అన్నారు. అదేవిధంగా పల్లె దవాఖానాలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులతో పాటు కాంటెంజెన్సీ వర్కర్ పోస్టులను, స్వీపర్, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పల్లె దవాఖానాలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడ్ (ఎం ఎల్ హెచ్ పి) గా కాంట్రాక్ట్ ఔట్సోర్సులో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్ కు ఉద్యోగ భద్రత లేదని వారికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పల్లె దవాఖానాలు వైద్య సేవలు మెరుగుపరిచే విధంగా పర్మినెంట్ డాక్టర్ ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి.సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి కొలగాని రమేష్ ఎస్ అజయ్ కుమార్, దేవ గుప్త కనక శ్రీ, సిపిఎం వార్డు మెంబర్ ఇరప అనసూయ పాల్గొన్నారు.

# తెలంగాణ సహకార రంగం పనితీరుపై

## ఇరాన్ ప్రతినిధి బృందానికి వివరించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, నేటి శుభోదయ :** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత అండ్ జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి గురువారం సచివాలయంలో ఇరాన్ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో హెచ్ ఈ డాక్టర్ మీదారీ, ఇరాన్ సహకార, కార్మిక, సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ షరీఫ్, సహకార శాఖ ఉపమంత్రి హెచ్ ఈ డాక్టర్ మహమ్మద్ ఫాతా అలీ భారతదేశంలోని ఇరాన్ రాయబారి హెచ్ ఈ హమదీ అహమీదాహ హైదరాబాద్‌లోని ఇరాన్ కాన్సుల్ జనరల్ మిస్టర్ మోహసాని మోగదామీ, వైస్ కాన్సుల్ మిస్టర్ హసిమీ, ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో సహకార ఉద్యమం బలోపేతానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసీ ఎస్) పనితీరు, సభ్యత్వ విస్తరణ, రైతులకు అందిస్తున్న సేవలు, సహకార రంగంలో రాష్ట్రం సాధించిన పురోగతిని మంత్రి తుమ్మల ప్రతినిధి బృందానికి వివరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో సహకార రంగం కీలక పాత్ర పోషిస్తోందని, రైతు సంక్షేమ కార్యక్రమాల అమలులో సహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు.తెలంగాణలో అమలవుతున్న సహకార విధానాలు, సంస్థాగత సంస్కరణలు, సభ్యులకు అందిస్తున్న సేవలపై ఇరాన్



ప్రతినిధి బృందం ఆసక్తి వ్యక్తం చేసింది. భవిష్యత్తులో సహకార రంగంలో పరస్పర అనుభవాల మార్పిడి, సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశాలపై ఇరు పక్షాలు చర్చించాయి.సమావేశం అనంతరం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి ఇరాన్ ప్రతినిధి బృంద సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ప్రతినిధి బృందం కూడా మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించింది.

# భారత ఎన్నికల సంఘం తల పెట్టిన ఓటర్ జాబితా సవరణలో ప్రతి ఒక్కరు పాల్గొనండి : మాజీ కౌన్సిలర్లు ఆలస్యం నవీన్.

**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం తల పెట్టిన ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ఎంతో కీలకమైన చర్యగా భావిస్తు అందుకు మాజీ కౌన్సిలర్లు ఆలస్యం నవీన్,పద్మారావు భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ,నెక్నంపుర్ నాయకులు గుట్టమీది నరేందర్, షేక్ ఆరిఫ్, మాల్యాద్రి నాయుడు,బుధోళ్ళ బబ్లు,షకీలా రెడ్డి, మంజు,ముత్యాలు,శ్రీనివాస్, బాషా తదితరులు గురువారం బట్టర్ఫ్లయి సర్కిల్ ప్రతిభ స్కూల్ మధ్యన గల ఓల్డ్ ఏ 1హోటల్ వద్ద ఉదయం 10 నుండి సాయంత్రం 4




నుండి 8 వరకూ ప్రజల కు అందుబాటులో ఉన్నారని తెలిపారు. బిఎల్ ఒల వద్ద ఉన్న ఫారమ్ తీసుకుని రావడానికి, వాటిని పూరించడానికి స్థానికులు ఇబ్బందులకు గురి కాకుండా ఉండడానికి,ప్రతి ఓటర్ 2002లోని తమ ఓటు లేదా తమ పెద్దల ఓటుతో ప్రస్తుత ఓటును జత కలుపడం (మ్యాపింగ్ చేసుకొవడం)లో మా వంతు కృషి, సహకారం,సంపూర్ణ మద్దతును అంది స్తూన్నామనీ బీఆర్ ఎస్ నాయకుడు అందె లక్ష్మణ్ రావు,దేవి ప్రియలు తెలిపారు.క్రియాశీల కార్యక్రమంలో బూతులెవల్ అధికారుల పాత్ర ఎంత కీలకమో-ప్రజల పాత్ర కూడా అంతే కీలకం అని భావించి రాబోయే కాలంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ,ఓటు మ్యాపింగ్ చర్యలకు ముందుకు రావాలని నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ ఎస్ఐ శివరాం



**నిజామాబాద్, నేటి శుభోదయ :** కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.ధర్పల్లి మండలం మేలియా తాండా కు చెందిన రిటైర్డ్ ఎస్ఐ బాదావత్ శివరాం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ..కష్టపడ్డా వారికి పార్టీలో సముచిత ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేష్,సీనియర్ నాయకులు బాల్ రాజు,శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత

## – ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి







**నిజామాబాద్, నేటి శుభోదయ :** రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు.మోపాల్,ముదక్‌పల్లి గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రక్రియలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డబుల్ ఓట్లు,షిఫ్టింగ్,డెత్ ఓట్ల విషయంలో అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజల భాగస్వామ్యంతో అధికారులు ఇప్పటికే 85 శాతం మేర ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు.మిగిలిన అర్హులైన ప్రతి ఓటరిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేసి ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో రూపొందించాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా బీజేపీపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు.బీజేపీ కేవలం ఓటు చోరీకే పరిమితం కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.రాజ్యాంగబద్ధ సంస్థలను ప్రభావితం చేయడం,ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం జరుగుతోందని విమర్శించారు.అయోధ్య రామాలయ విరాళాల వ్యవహారంలోనూ అవకతవకలపై దేశవ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని,ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.అందుకే ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాయని తెలిపారు.ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజల అప్రమత్తతతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని,ప్రతి ఓటు విలువైనదేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత,ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి పార్టీ నాయకులు కార్యకర్తలు,ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి సీఐ కు శుభాకాంక్షలు




**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త సిగా సుదర్శన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలుపవచ్చునని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పదవికి రాజీనామా చేయాలి - సదాల వెంకట్ రెడ్డి



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకుల కష్టంతో గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన పదవి రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలవాలని రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సదాల వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం శివరాంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన పదవికి రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పేరుతో ఇప్పటికే రెండు పార్టీలు మారిన ఎమ్మెల్యే ప్రజల కోసం కాకుండా తన సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని ఆరోపించారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ తాను ఇప్పటికీ బిఆర్ఎస్ లోనే ఉన్నానంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే అదే పార్టీలోకి మారడం ప్రకాష్‌గౌడ్‌కు పరిపాటిగా మారిందన్నారు.కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యేపై శాసనసభాపతి చర్యలు తీసుకోవాలన్నారు.ఎమ్మెల్యే మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని పేర్కొన్నారు.

## గోల్కొండ జగదాంబికా మహంకాళి తొలి బోనం ఎత్తిన ఎంపీ ఈటల రాజేందర్



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** భాగ్యనగర్ బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిని,బోనాల వైభవాన్ని చాటిచెప్పే ఆషాఢ బోనాల ఉత్సవాలు చారిత్రాత్మక గోల్కొండ కోటలోని జగదాంబికా మహంకాళి ఆలయంలో తొలి బోనంసమర్పణతో అంగరంగ వైభవంగా ప్రారంభమైన బోనాల ఉత్సవాన్ని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాలు ఆషాఢ మాసంలో అత్యంత వైభవంగా జరుపుకునే రాష్ట్ర పండుగ తెలంగాణ వ్యాప్తంగా జరిగే బోనాల్లో మొట్ట మొదట తెలంగాణ కుమ్మర్ల బోనం గోల్కొండ జగధాంబిక మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని 19వ శతాబ్దంలో హైదరాబాద్ జంట నగరాలను కలరా,ప్లేగు వంటి అంటువ్యాధులు ముంచెత్తినప్పుడు.ప్రజలు గ్రామదేవతలను (పోచమ్మ, ఎల్లమ్మ,మహంకాళి తదితరులు)ప్రార్థించి,వ్యాధులు తగ్గిన తర్వాత కృతజ్ఞతగా బోనాలు సమర్పించడం ప్రారంభించారు.అప్పటి నుండి ఈ ఆచారం కొనసాగుతూ వస్తోంది.బోనాలు కేవలం పూజలు,మొక్కులకే పరిమితం కాకుండా,ప్రజల మధ్య ఆత్మీయతను పెంచి,మన సంప్రదాయాలను సజీవంగా ఉంచుతాయి అని ఆ జగదాంబిక అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు పడి పాడిపంటలతో అందరు సుఖంగా ఉండాలని అంటువ్యాధులు తలెత్తకుండా అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలతో దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించడం జరిగిందన్నారు.

## రెండవ సారి సర్పంచ్ గా ఎన్నికైన చిన్న అంత్రగారి మల్లేష్ ను సన్మానించిన సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం అప్పారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ చిన్న అంత్రగారి మల్లేష్ ను ఆ గ్రామ వాస్తవ్యులు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీ యూ డబ్ల్యూ జె) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అప్పారెడ్డి టీవీ గూడెం భీమయ్య దంపతులు గురువారం ఆయనను గ్రామ పంచాయతీ కార్యాలయంలో కలిసి సన్మానించారు. గతంలో చిన్న అంత్రగారి మల్లేష్ సర్పంచ్ గా పనిచేశారని, తిరిగి రెండవ సారి సర్పంచ్ గా ఎన్నికైనారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్న అంత్రగారి మల్లేష్ మాట్లాడుతూ, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారం తో అప్పారెడ్డి గూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గ్రామానికి రోడ్డు వేసుకున్నామని, రెండు బ్రిడ్జిలు కట్టుకుంటున్నామన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామన్నారు. అప్పారెడ్డి గూడెం గ్రామాన్ని నందిగామ మండలం లో ఆదర్శ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దటానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు.

# పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్.

**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** నార్సింగ్ సర్కిల్ పరిధిలోని మై హోమ్ అవతార్ గేటెడ్ కమ్యూనిటీ హాల్‌లో నేడు ఘనంగా నిర్వహించిన శ్రీ పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం,ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారి రథయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భక్తిశ్రద్ధలతో స్వామివారికి నమస్కరించి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ..జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని,వ్యవసాయం,పాడి పరిశ్రమతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అదే విధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా, సుభిక్షంగా జీవించాలని,నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు జగన్నాథ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నార్సింగ్ సర్కిల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,జగన్నాథ స్వామివారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఓటే ఆయుధం - సర్ అనేది మోసపూరిత కుట్ర

## - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**ఏన్కూర్, నేటి శుభోదయ :** అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏన్కూరు మండల కేంద్రంలో కమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు), బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో కలిసి ఓటరు నమోదు, పరిశీలన ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పశ్చిమబెంగాల్లో 90 లక్షల ఓట్లు పోయాయని దీంతో మమతా బెనర్జీ ఓడిపోయారని అదేవిధంగా మన రాష్ట్రంలో జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏన్కూరు మండలంలో మొత్తం 28,104 ఓట్లు ఉండగా, ఇంకా 7,315 ఓట్ల పరిశీలన పెండింగ్‌లో ఉందని పేర్కొంటూ, సమయం తక్కువగా ఉన్నందున యుద్ధప్రాతిపదికన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కేసుపల్లి గ్రామ బీఎల్ఓ బి. శంకర్ తనకు కేటాయించిన 1,175 ఓట్లలో 1,171 ఓట్ల పరిశీలన పూర్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే నాచారం గ్రామ బీఎల్ఓ, పంచాయతీ కార్యదర్శి ఉషారాణి 91 శాతం పరిశీలన పూర్తి చేయడాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.తహసీల్దార్ సిహెచ్. శేషగిరిరావు మాట్లాడుతూ... ఎలాంటి అవకతవకలకు తావులేకుండా



పారదర్శక ఓటర్ల జాబితా సిద్ధం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఫారాల పరిశీలనలో బీఎల్ఓలు జాగ్రత్తగా వ్యవహరించాలని, బీఎల్ఏలతో సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీఎస్ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, గాలి బ్ మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, జిల్లా కార్యదర్శి సామేలు, ముక్తి వెంకటేశ్వర్లు, మాలోతు నరసింహారావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు, చిన్న స్వామి, సురేష్ నాయక్, ప్రవీణ్ కుమార్, వక్కంతుల సాగర్, పంతగాని నరేష్, సాయి రోహిత్, దళపతి భువనేశ్వర్ రాజు, జాస్తి జనార్ధన్, గుర్రం రవి, నన్నే ఖాన్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, మండల పరిధిలోని బీఎల్ఓలు, బీఎల్ఏలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# 'సర్వజ్ఞ' లో వైభవంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ

## (విద్యార్థి నాయకుల పదవీ స్వీకారోత్సవం)

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల సర్వజ్ఞలో విద్యార్థి సంఘం నూతన విద్యార్థి నాయకుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా, క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో జరిగింది. విద్యార్థుల్లో నాయకత్వ పటిమను, బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కేవలం చదువు మాత్రమే కాకుండా, విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ఇలాంటి నాయకత్వ బాధ్యతలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పదవులు అనేవి కేవలం గౌరవం కోసం కాదని, అవి క్రమశిక్షణకు, సేవకు నిదర్శనాలని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ నాయకుడిగా ఎదగడం అంటే ఇతరులపై అధికారం చలాయించడం కాదు, అందరినీ కలుపుకొని సరైన మార్గంలో నడిపించడమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులందరూ పాఠశాల కీర్తి ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నట్లు ఆమె ఆకాంక్షించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు చైర్మన్,



డైరెక్టర్ లు బ్యాడ్జీలను, సాష్లను తొడిగి అభినందించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.స్కూల్ పీపుల్ లీడర్, అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ లతో పాటు పాఠశాలలోని వివిధ హౌస్లకు సంబంధించిన హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు కూడా ఈ కార్యక్రమంలో ఎంతో నిబద్ధతతో ప్రమాణ స్వీకారం చేశారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, పాఠశాల క్రమశిక్షణకు కట్టుబడి ఉంటామని విద్యార్థి నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థులు పాల్గొని నూతన నాయకులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలురూ.10 వేల విలువైన మందులు సీజ్



**ఏన్కూరు , నేటి శుభోదయ :**
ఏన్కూరు మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామపంచాయతీ పరిధిలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ రెడ్డి ఆకస్మికంగా మెడికల్ దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ఔషధ విక్రయ నిబంధనలను పరిశీలించగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సుమారు రూ.10 వేల విలువైన మందులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఔషధాల విక్రయంలో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం లైసెన్స్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు.

## చిన్నమారు లిఫ్ట్‌లో చోరీ కలకలం..

### ఘటనాస్థలానికి చేరుకున్న రైతులు



**చిన్నంబావి, నేటి శుభోదయ :**
వ్యవసాయానికి జీవనాడిగా నిలిచిన చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ కేంద్రంపై మరోసారి దొంగల కన్ను పడింది. మండలంలోని పెద్దమారూర్ సమీపంలోని చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ కేంద్రంలో గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్‌ను పూర్తిగా కిందకు వదిలేసి, అందులో ఉన్న విలువైన కాపర్ వైర్లను అపహరించారు. ఇదే కేంద్రంలో వరుసగా మూడోసారి చోరీ జరగడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న చిన్నమారు గ్రామ రైతు కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, రైతు కమిటీ అధ్యక్షుడు పింజరి భాష, రైతు నాయకుడు గూడెపు శివారెడ్డి, రైతు సమన్వయ కమిటీ మాజీ చిన్న మారు మద్దిలేటి మోహన్‌తో పాటు పలువురు రైతులు గురువారం చోరీ జరిగిన ఘటనాస్థలాన్ని సందర్శించి ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. దొంగలను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, డిమాండ్ చేశారు.ఆరు వేల ఎకరాల సాగుకు ఆధారం.ఈ లిఫ్ట్ ద్వారా కొప్పునూరు, చిన్నమారు, పెద్దమారూర్, వెల్టూరు గ్రామాలకు చెందిన సుమారు ఆరు వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఇలాంటి కీలకమైన ప్రాజెక్టును వరుసగా దుండగులు లక్ష్యంగా చేసుకోవడం రైతులను కలవరానికి గురిచేస్తోంది.గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ.. ఇదే లిఫ్ట్ కేంద్రంలో మూడోసారి చోరీ జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు. గతంలో జరిగిన రెండు చోరీ కేసుల్లో ఇప్పటికీ నిందితులను గుర్తించకపోవడం ఆందోళనకరమని అన్నారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సాగునీటి సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని అధికారులను కోరారు.సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే...రైతు నాయకుడు గూడెపు శివారెడ్డి మాట్లాడుతూ.. గతంలో రెండుసార్లు కేబుల్ వైర్లు చోరీకి గురైనా నిందితులను పట్టుకోలేదన్నారు. ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్లను సైతం అపహరించడం బాధాకరమన్నారు. లిఫ్ట్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే దొంగలను సులభంగా గుర్తించే అవకాశముండేదని తెలిపారు. కృష్ణా నదిలో నీటి విడుదల సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీసులకు ఫిర్యాదు.. నష్టం అంచనా వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు జరిగిన నష్టం, అపహరణకు గురైన కాపర్ వైర్ల విలువను విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని చెప్పారు. ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు జగదీశ్వర్ రెడ్డి, జాషువా, లస్కర్లు సాయిరాం, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్యామ్ సుందర్ రెడ్డి, ఆంజనేయులు, బాలయ్య, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు పింజరి భాష, గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, రైతు నాయకుడు గూడెపు శివారెడ్డి, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు మద్దిలేటి మోహన్, రాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ జాబితా వివరాలను వేగవంతం చేయాలి

### - కొప్పునూర్ లో పర్యటించిన తహసీల్దార్ కె. శ్రీనివాస్





**వనపర్తి, నేటి శుభోదయ :**
చిన్నంబావి మండలంలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలని అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ కె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని కొప్పునూర్ గ్రామా పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, డిజిటలైజేషన్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన, తప్పులు లేకుండా పూర్తి చేయాలని బీఎల్‌వోలు, జీపీవోలకు సూచించారు. ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పరిశీలనలో మండల గిర్దావర్ కురుమూర్తి, సూపర్‌వైజర్ శివప్రసాద్, బీఎల్‌వోలు, జీపీవో రాములమ్మ, గ్రామ ప్రజలు, ఓటర్లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి ప్రభుత్వానికి భారీ ఎత్తున గండి కొడుతున్న అక్రమార్కులపై చర్యలేవి

### : సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి





**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :**
శంషాబాద్ పట్టణ శివారులోని సాయి బాలాజీ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తు భవనాలు నిర్మించి ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం కలిగిస్తున్న బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులను సిపిఐ మండల కార్యదర్శి డిమాండ్ చేశారు.పట్టణం నడిబొడ్డున శివారులలో ఇంతటి దుర్మార్గమైన వ్యాపారం జరుగుతుంటే జిహెచ్ఎంసి అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గిరి అధికారులకు తెలిపారు

## గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన : పి.కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :**
ఆషాఢమాసపు తొలి బోనాల సందర్భంగా గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పి.కార్తీక్ రెడ్డి.అమ్మవారి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ,అందరికీ ఆషాఢ బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

## వర్షపు నీటి సంరక్షణ చేపట్టాలి

**వైరా, నేటి శుభోదయ :**
వైరా కూరగాయల మార్కెట్ వద్ద "జల్ సంచయ్ జన్ భాగిధారి" (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మేడూరి రామచంద్ర రావు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి. వెంకట్రావు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు,వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు మరియు యువతఅందరూ ఈకార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటిసంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయాలని,నీటివృథాను నివారించాలని,భూగర్భజలాలనుపెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతి ఇంటిలో వర్షపు నీటిసంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరంతోడ్పడవచ్చు.నీటి ప్రతిబొట్టుఅమూల్యమైనది. భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటిసంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనే ఈకార్యక్రమంవిజయవంతమవుతుందని, అందరూస్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగిధారి"కార్యక్రమాన్నివిజయవంతంచేయాలనీవిజ్ఞప్తిచేయడమైనది.ఈప్రజాఉద్యమాన్నివిజయవంతంచేయడానికివైరామున్సిపాలిటీతోకలిసిప్రతిపౌరుడుస్వచ్ఛందంగా పాల్గొని నీటిసంరక్షణకు కట్టుబడి ముందుకురావల



సిందిగామున్సిపల్కమీషనర్ విజ్ఞప్తిచేసారు చేజహీరాబాద్నీటిని ఆదా చేద్దాం భావితరాలకుభద్రతకల్పిద్దాం."మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

## బ్లాక్ బెల్ట్ డాన్ ప్రమోషన్ టెస్ట్‌కు నిజామాబాద్ జిల్లా నుంచి 22 మంది తైక్వాండో క్రీడాకారుల ఎంపిక



**నిజామాబాద్, నేటి శుభోదయ :** తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల19వ తేదీ(ఆదివారం) హైదరాబాద్‌లోని మల్లారెడ్డి గార్డెన్స్,కాప్రాలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ డాన్ ప్రమోషన్ టెస్ట్‌కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తైక్వాండో క్రీడాకారులు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా అమేచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ – నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి,తైక్వాండో కోచ్ జె.సి.మనోజ్ కుమార్ మాట్లాడుతూ....నిజామాబాద్ జిల్లా నుంచి 22 మంది తైక్వాండో క్రీడాకారులు ఈ ప్రతిష్టాత్మక పరీక్షకు ఎంపికై పాల్గొనడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని,ఈ పరీక్షలోనూ విజయవంతంగా రాణిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి అమేచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు బస్వా లక్ష్మీ నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా బస్వా లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ.... గత పదేళ్లుగా బస్వా గార్డెన్‌లో నిరంతరంగా నిర్వహిస్తున్న తైక్వాండో శిక్షణ ద్వారా వందలాది మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్‌లు సాధించారని తెలిపారు. వారిలో అనేక మంది నేడు ఇంజనీర్లు, ఎంబీబీఎస్ వైద్యులు,ప్రభుత్వ ఉద్యోగులు ఇతర ఉన్నత వృత్తుల్లో స్థిరపడి సమాజంలో విశిష్ట స్థానం సంపాదించారని పేర్కొన్నారు. బ్లాక్ బెల్ట్ అనేది కేవలం ఒక సర్టిఫికెట్ మాత్రమే కాదని, అది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, ఆత్మరక్షణ నైపుణ్యాలు, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకునే పునాది అని అన్నారు.విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలోనూ ప్రతిభ కనబరుస్తూ, ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. అదేవిధంగా తైక్వాండో కోచ్ జె.సి.మనోజ్ కుమార్ అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ,నిజామాబాద్ జిల్లాలో తైక్వాండో అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అమూల్యమని కొనియాడారు. ప్రతిరోజూ బస్వా గార్డెన్‌లో విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ, వారిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణనుపెంపొందిస్తున్నారని ప్రశంసించారు. ఉదయం వేళల నుంచే విద్యార్థులు అంకితభావంతో శిక్షణలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఇలాంటి క్రీడా సేవలు సమాజ నిర్మాణానికి ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో నిజామాబాద్ జిల్లా నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## యస్.బి.ఐ.టి. లో ప్రారంభమైన రెండు రోజుల హ్యాకథాన్ 2026





**ఖమ్మం, నేటి శుభోదయ :** విద్యార్థులలోని ఆలోచనలను పదును పెట్టే ఉద్దేశ్యంతో "హ్యాకథాన్ 2026" పేరుతో యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించే రెండు రోజుల హ్యాకథాన్ గురువారం ప్రారంభమైందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కొత్త విషయాలను ఆలోచించడం సృజనాత్మకత అవుతుందని, కొత్త విషయాలకు రూపాన్ని ఇవ్వడం ఆవిష్కరణ అవుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఆధునిక సమాజంలో విద్యార్థులకు సృజనాత్మకత లేనిదే మనుగడ కష్టమని తెలియజేసారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హ్యాకథాన్‌లో భాగంగా 250 మంది విద్యార్థులు పాల్గొని కోడ్‌స్యాండ్ బాక్స్, ఏ.ఐ. సోర్‌క్యాటిక్ ట్యూటర్, ఐ.పి.యల్ టికెటింగ్ వంటి థీమ్స్ పై విద్యార్థులకు 48 గంటల పరిశోధనాత్మక, కోడింగ్ వివరణతో అందించేలా సూచించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. రెండు రోజుల అనంతరం విజేతలను ఎంపిక చేయనున్నట్లు, గెలుపొందిన విద్యార్థులను ప్రశంసా పత్రాలను అందించనునట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. నూతన ఆవిష్కరణలకు సృజనాత్మకత మూలం అని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. థీమ్స్‌కు అనుగుణంగా ఏ.ఐ.ను ఉపయోగిస్తూ ట్యూటర్ విధులను నిర్వర్తించే అప్లికేషన్ తయారీ, ఏ కంప్యూటర్ భాషనైనా ఎక్కడినుండైన అమలు పరిచే అప్లికేషన్ తయారీ, ఐ.పి.ఎల్., క్రీడకు అనుగుణంగా పూర్తి అప్లికేషన్‌ను ఫుల్‌స్టాక్ లో నిర్వహించటం వంటి సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడం ముఖ్య ఉద్దేశాలుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లారిటిఎడ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సి.ఈ.ఓ. తాళ్ళూరి రాజీవ్ చంద్ర తో పాటు కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్‌క్యుబేషన్ సెల్ ఇనఛార్జ్ డా॥ మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు డా॥ సుప్రియ, డా॥ స్పూర్తి, డా॥ పద్మావతి, డా॥ జి. ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.




Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620